

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 7 ఆగస్టు 2025 పేజీలు 12




## కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, బలోపేతం చేయడమే లక్ష్యం..

5లో..

- కార్మికుల పక్షాన నిలబడే ఏకైక ట్రేడ్ యూనియన్ బిఎంఎస్
- భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు ఆకుల సతీష్ కుమార్




## విద్యార్థుల ప్రాణాలు పోయేదాకా పట్టించుకోరా..?

5 లో







# సింగిల్‌విండో చైర్మన్లుగా నారాయణస్వామి, హరినాథ్ రెడ్డి

**– కార్యవర్గం రైతులకు అండగా నిలిచి వారి అభివృద్ధికి కృషి చేయాలి...**
**– పలమనేరు ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి**



**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోటలో పలమనేరు నియోజకవర్గం వి.కోట మండల పరిధిలోని సింగల్ విండో కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి హాజరయ్యారు. మొదట వి.కోట ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ నియామకమైన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం నారాయణస్వామి, డైరెక్టర్లుగా మూర్తి, జయప్పలు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ముదరం దొడ్డి సింగల్ విండో చైర్మన్‌గా హరినాథ్ రెడ్డి డైరెక్టర్లుగా రాధాకృష్ణ, చిన్నబ్బ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యవర్గం సభ్యులచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు రంగనాథ్, రాంబాబు, చౌడప్ప, ఓబుల్ రెడ్డి,ఈశ్వర్ గౌడ్, సోమశేఖర్,ధీరజ్, విశ్వనాథ్, మురుగేష్, లక్ష్మణ్, శభరీష్, సతీష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాము..నాయీ బ్రాహ్మణులు

**– నాయీ బ్రాహ్మణలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్తు పై నాయి బ్రాహ్మణులు హర్షం**
**– రాష్ట్ర నాయిబ్రాహ్మణ సాధికారిక సమితి అధ్యక్షులు, టీటీడీ పాలక మండలి సభ్యులు వైద్యం శాంతారామ్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** బుధవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో నాయీ బ్రాహ్మణలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్తు పై రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికారిక సమితి అధ్యక్షులు, టీటీడీ పాలక మండలి సభ్యులు వైద్యం శాంతారామ్ హర్షం వ్యక్తం చేశారు.బుధవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు 150యూనిట్ల నుండి 200 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వటానికి ఆమోదం తెలియజేయడం జరిగినదిని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు వివిధ హోదాలో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ నాయకులు కృషి తో ఈ రోజు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును సాధించుకున్నామని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సోదరులు అందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వనికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రులు గొట్టిపాటి రవికుమార్ కి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకి, రాష్ట్ర నాయి బ్రాహ్మణులు తరపున టీటీడీ పాలకమండలి సభ్యులు రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారామ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఉగ్గుమూడి అంగన్వాడి కేంద్రంలో

# తల్లి పాల వారోత్సవాలు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆగష్టు 1 తేది నుండి 7 తేది వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తల్లి పాలు వారోత్సవాల్లో భాగంగా బుదవారం సూళ్లూరుపేట మండల పరిధి లోని ఉగ్గుమూడి అంగన్వాడి వర్కర్ ఎ. దేవ కటాక్షమ్మ పర్యేక్షణలో తల్లి పాలు వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఒక గంట సమయంలోనే బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగిస్తే బిడ్డకు శ్రేష్టం అన్నారు. అంతే కాకుండ బిడ్డ ఆరోగ్య కరంగా ఉంటుందని అన్నారు. అదే విధంగా బిడ్డలకు పాలిచ్చే తల్లులు తీసుకో వలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిం చారు. తల్లి పాలల్లో వ్యాధి నిరోదిక శక్తి పెరుగుతుందని అన్నారు. గర్భవతులు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని సకాలంలో తీసుకుని తప్పని సరిగా తీసుకుంటే ఆరోగ్య కరంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని తిరుమలయ్య పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ ప్రధానోపాధ్యా యులు సిద్దయ్య విద్యార్థులకు విద్యాసామాగ్రిని వితరణగా అంద జేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొండ కింద పల్లి గ్రామ నివాసి. పచ్చికాపలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసే పదవీ విరమణ పొందారు. తమ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందించాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వచ్చి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చాముండేశ్వరి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాముండేశ్వరి, పి ఈ టి త్రిలోకసుందరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన జనార్ధన రాజు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులుగా మాదిరాజు జనార్దన్ రాజు రాజు ఎన్నికయ్యారు ఈ పదవి రావడానికి కృషిచేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ కృతజ్ఞతలు తెలిపారు. కార్వేటినగరం మండల టిడిపి ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సందర్భంగా జనార్దన్ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్షేత్రస్థాయి నుంచి అనగా 1979 సింగిల్ విండో డైరెక్టర్, 1988 నుండి 1995 వరకు సర్పంచ్ 1995 కృష్ణపురం ప్రాజెక్ట్ చైర్మన్ కార్వేటినగరం మండలం పార్టీ అధ్యక్షులుగ 7 విడతలు మొత్తం 14 సంవత్సరాలుగా 2014 న ఎంపీపీగా 2021 తెలుగు రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శిగ తెలుగుదేశం పార్టీ కోసం కృషి చేసినందుకు,నా సేవలను గుర్తించి ఈ పదవి రావడం నాకు ఎంతో గర్వంగా ఉందని జనార్ధన రాజు తెలిపారు.



## నూతన క్లాస్ రూమ్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం విద్యా విభాగంలో రెండు అత్యాధునిక తరగతి గదులను వైస్ చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి బుధవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం నూతనంగా విభాగంలో ప్రవేశించిన ఐ.టెప్, బి.ఇడి, ఎమ్.ఇడి మొదటి సంవత్సరం విద్యా ర్థులకు స్వాగతించారు. తర్వాత విభాగం ద్వారా దీక్షారంభ కార్య క్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల విద్యా ప్రయాణానికి ఒక మా ర్గాన్ని ఏర్పాటు చేస్తూ స్ఫూర్తిదాయకమైన స్వాగతమే ఈ దీక్షారంభ కార్యక్రమమని విసి తెలియజేశారు. వివరించారు. ఈ కార్యక్ర మంలో రిజిస్ట్రార్ కె.నారాయణరావు, అకడమిక్ డీన్ ప్రొ.రజనీ కాంత్ శుక్ల, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొ.ఎన్.లతా, విభాగా ధ్యక్షురాలు ప్రొ.కె.కాదాంబిని, ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ, విభాగాధ్యాపక సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్కృత వర్సిటీలో అద్వైత వేదాంతంపై చర్చాగోష్టి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీలో అద్వైత వేదాంత శాస్త్రంలోని శాస్త్రీయాంశాలపై విద్యార్థులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సాధుశ్రీ భద్రేశదాసస్వామి విచ్చేసి దీప ప్రజ్వలనతో కార్యక్రమానికి ప్రారంభించారు. భగవత్పాదాచార్యుల వాక్యార్థ సభలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరచాలన్నారు. అద్వైత వేదాంత శాస్త్రంలోని శాస్త్రీయాలపై విశ్లేషణాత్మక చర్చతో విజ్ఞానం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధ్యక్షులు గణపతి భట్, దినేష్ పా, అధ్యాపకులు సతీశాచార్య, నాగరాజ భట్, మనోజ్ షిండే అంగద్, శ్రీహరి శివరాం, స్వామీజీలు, కంచి పరమాచార్య గురులు విద్యార్థులు, వర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# వైసీపీ నాయకులారా.. ఆలోచించండి!

## అభివృద్ధికి ఆటంకాలు చేయకండి.. కుంభనాగరాజు

**చంద్రగిరి,మేజర్ న్యూస్:** వైసీపీ నాయకులు యంయల్ఏ పులివర్తి నానిని విమర్శించే ముందు ఒకసారి ఆలోచించండని చంద్రగిరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కుంభ నాగరాజు అన్నారు. వైసీపీ నాయకులు ఎమ్మెల్యే నానిని గురించి ఆవాకులు చవాకులు పేలుతుండటం పైన ఆయన మీడియా ముందు వైసిపి నాయకుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజక వర్గంలో 2024లో జరిగిన ఎన్నికల్లో పులివర్తి నాని 40 వేల పై చిలుకు ఓట్లతో విజయం సాధించి, ఎమ్మెల్యేగా ఎన్నికైన విషయం వైసిపి వారు గుర్తుపెట్టు కోవాల న్నారు. పులివర్తి నాని ఎమ్మెల్యే అయినా, రాజకీయా లను పక్కనపెట్టి, అభివృది ్ధపైనే దృష్టి సారించారని తెలియజేశా రు.ఆయన ఇప్పటివరకు ఏ ఒక్క కార్యకర్తపైన కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేద న్నది వాస్తవమ న్నారు. గ్రామాల్లో రెచ్చగొట్టే రాజకీయాలు చేయలేద ని, పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని పోతున్నారని చెప్పారు. నాని సౌమ్యమైన స్వభావం, నిబద్ధతను మీరు ఆయన బలహీనతలుగా భావిస్తే సమస్యలు కొని తెచ్చుకుంటారని చెప్పారు. పార్టీలకతీతంగా అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందా మన్నారు. దయచేసి మీరు ఆయనతో కలిసి పనిచేయక పోయినా పరవాలేదు కానీ, నియోజకవర్గ అభివృద్ధిని మాత్రం అడ్డుకోవద్దని హితవు పలికారు. విద్వేషాలు రెచ్చగొట్టి ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టొద్దని కోరారు. ప్రజలందరి సంక్షేమం కోసం పని చేయడానికి సహకరించండని విజ్ఞప్తి చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**- ఎంపీడీవో మనోహర్ గౌడ్**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** నేడు అరవపాలెం సచివాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మనోహర్ గౌడ్ తెలిపారు. అరవపాలెం సచివాలయ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఆయా సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో కోరారు.

## తల్లిపాలతో తల్లికి లాభం.. బిడ్డకు క్షేమం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** తల్లిపాలతో తల్లికి లాభం,బిడ్డకు క్షేమం కలుగు తుందని అంగన్వాడి సూపర్వైజర్లు కవిత, కృష్ణమ్మలు తెలిపారు. బుధవారం మండలంలోని బురదగాలి కొత్తపాలెంలో సూపర్వైజర్ లు కవిత,ఎల్లశిరి ఎగువ గిరిజన కాలనీలో కృష్ణమ్మల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులతో సమావేశాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెర గడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రసవమైన వెంటనే బిడ్డకు ఎంత తొందరగా పాలు ఇస్తే అంత మంచిదని,తల్లి దగ్గరలో బిడ్డను ఉంచడం ద్వారా శరీర ఉష్ణోగ్రతను పెంచి,తల్లికి పాలు రావడానికి ప్రేరణ కలుగు తుందన్నారు.తల్లీబిడ్డల మధ్య ప్రేమానురాగాలు కూడా పెరుగి, పాలు ఇవ్వడం వల్ల తల్లికి ప్రసవానంతరం బరువు తగ్గి, మానసిక ఒత్తిడిని దూరం చేసి, బాలింత దశలో రక్తస్రవాన్ని తగ్గిస్తుందన్నారు. రొమ్ము, అండాశయ క్యాన్సర్ వంటివి రాకుండా బాలింతను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ముని కుమారి,ఎల్లసిరి సర్పంచ్ ఏనుగుల కవిత, సిహెచ్ఓ వి దేవసేన, ఎంఎస్కె అనిత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ నిఘాతో పట్టుబడ్డ యువకులు

**తిరుపతి క్రైమ్ మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న ఆరు మంది యువకులను డ్రోన్ నిఘాతో పోలీసులు అదుపులకు తీసుకున్నారు. తిరుపతి రూరల్ పోలీసుల కథనం మేరకు... తిరుపతి నగరంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని గుర్తించేందుకు ఆకాశంలో డ్రోన్ కెమెరా నిఘా పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైరాగి పట్టెడ వాణి నగర్ తదితర ప్రాంతాలలో డ్రోన్ కెమెరా నిఘా పెట్టడం జరిగింది. వాణి నగర్ నిర్మాణస్య ప్రాంతంలో చెట్లపొదల మధ్య ఆరుగురు యువకులు కూర్చుని మత్తు ఇంజక్షన్లను ఎక్కించుకున్నట్లు నిఘాలు గుర్తించారు. వెంటనే పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి యువకులను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు. అనంతరం ఆ యువకుల తల్లిదండ్రులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి పంపారు. ఆ యువకులకు ఇంజక్షన్లు ఎక్కడి నుంచి వచ్చాయి ఎవరు సరఫరా చేశారు ఈ చర్యల వెనుక ఉన్న వ్యక్తుల ఎవరు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## విద్యాసంస్థలకు మూడు రోజుల సెలవులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలు, ప్రైవేటు విద్యాసంస్థలకు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం తో పాటు రెండవ శనివారం, ఆదివారం వరుసగా రావడంతో మూడు రోజులు విద్యాసంస్థలు మూతపడనున్నాయి. యధావిధిగా సోమవారం విద్యాసంస్థలు ప్రారంభం కానున్నాయి.


## గూగుల్ ఏఐపై వర్క్ షాప్ ప్రారంభం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం, ఐఐసీ, ఐక్యూఏసీ, అనుదీప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గూగుల్ ఏఐ ఎసన్షియల్ అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాపు బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ మాట్లాడుతూ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ చాలా శక్తివంతమైందని, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా విద్య, ఆరోగ్య, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, బ్యాంకు, రోబోలు, ఆర్థిక రంగాలలో విరివిగా వినియోగిస్తున్నారని తెలిపారు. విద్యార్థినులు ఏఐపై పట్టు సాధించాలనే ఉద్దేశంతో వర్క్షాపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ వర్క్షాపులో సి సుబ్రమణ్యం రెడ్డి, డాక్టర్ ఉమారాణి, డాక్టర్ భద్రమణి, డాక్టర్ విద్యులత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు


**కళాశాలలో ఘనంగా తల్లిపాల దినోత్సవం :** పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో తల్లిపాల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ తల్లిపాలు అమృతంతో సమానమని, ఈ విషయంపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకుని మాతృమూర్తులను చైతన్యవంతులను చేయాలని సూచించారు.

## కుంభాభిషేక వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని రోశనూరు దళితవాడలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అంగ,రంగ వైభవంగా కుంబాభిషేకం మహోత్సవం నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, పార్థసారథి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా రోసనూరు టిడిపి నేత దొమ్మరాజు సత్యంరాజు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ,పార్థసారథి దంపతులకు శాలువాలు కప్పి,సన్మానించి,పట్టు వస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆరోగ్యం- సంక్షేమానికే పెద్ద పీట : ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరి నియోజకవర్గంలో పలువురికి మంజూరైన 13 లక్షల 75 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చేతుల మీదుగా మంజూరైన 22 మందికి అందజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 22 మంది లబ్దిదారులకు 13 లక్షల 75 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని కురుగొండ్ల పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని, రాష్ట్రంలో వైద్యం, విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటామని ఎమ్మెల్యే కురుగొండ్ల భరోసా ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో నిర్లక్ష్యం ఉండేదని కురుగొండ్ల రామకృష్ణ వైసిపి ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మన రాష్ట్రం ఆర్థికంగా కష్ట కాలంలో ఉన్నా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో ఆలస్యం చేయకుండా నిధులు మంజూరు చేస్తున్నందుకు నియోజకవర్గ ప్రజల తరపున చంద్రబాబు నాయుడుకి కురుగొండ్ల రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎ,ఎం,సి చైర్మన్ పులుకొల్లు రాజేశ్వరరావు, బీరం రాజేశ్వరరావు, అవ్వారు సత్యనారాయణ, మంకు ఆనంద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి కుంభాబిషేక వేడుకలు



**- 3 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న గంగమ్మ జాతర**

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని చెంబేడు గ్రామం నందు నూతనంగా నిర్మాణం చేపట్టిన గంగమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట కుంబాబిషేక వేడుకలు నేటి నుండి మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలియచేసారు. 3 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురువారం సాయంత్రం గణపతి పూజ,పుణ్యాహవచనం,దీక్షరాదణ,పం చవ్యప్రసన,అఖండ దీప ప్రజ్వలన,యాగశాల ప్రవేశము,వాస్తు హెూమం, వాస్తు బలి,రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం అంకురార్పణ, క్షేత్రపాలక యోగిని, నవగ్రహవాస్తు మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా శనివారం గర్తన్యాసం,జీలన్యాసం,రత్నన్యాసం,బీజన్యాసం, విగ్రహ ప్రతిష్ట తదితరులు కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ కుంభాబిషేక మహోత్సవానికి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ గంగమ్మ తల్లికి మూడు రోజులు పాటు ప్రత్యేకమైన పూజలు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న చిన్న పెద్ద ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు.

## టెర్రకోట కార్మికులకు న్యాయం చేయాలి

**- మంత్రులు నాదెండ్ల మనోహర్, దుర్గేష్ లను కలిసిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్..**




**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** మదనపల్లి డివిజన్ అంగళ్లు ఎర్రకోట హస్త కళాకారులు ఆర్థికంగా ఎదిగేందుకు కావలసిన దుకాణాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ లను రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కోరారు. బుధవారం సెక్రటేరియట్లో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లను వేరువేరుగా కలసి రాష్ట్రవ్యాప్తంగా హస్త కళాకారుల సమస్యల పరిష్కారం కోసం విన్నవించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, పిఎసి సభ్యులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ అంగళ్ళు టె ర్రకోట కార్మికులు జాతీయ రహదారి దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు కావలసిన స్థలంతో పాటు వాటి నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చేలా మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి డివిజన్ కేంద్రంలో హస్తకళలను మరింత ప్రోత్సహించే విధంగా లేపాక్షి ఎంపోరియం లను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇప్పించేలా మంత్రి దుర్గేష్ ను కోరినట్లు చెప్పారు. అందుకు మంత్రులు ఇద్దరు సానుకూలంగా స్పందించినట్టు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. అంతకుముందు ఆయన వారికి తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందజేశారు.

## సీఎం చంద్రబాబుకు నాయీ బ్రాహ్మణులు రుణపడి ఉంటాం



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** నాయీ బ్రాహ్మణులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటామని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం తెలిపారు. నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో నాయి బ్రాహ్మణులకు 150 నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ఆమోదం తెలపడం హర్షనీయమని కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,,డిప్యూటీ సీఎం,పవన్ కళ్యాణ్ లకు, కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర నాయి బ్రాహ్మణుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్, కర్ణాటక హెూంమంత్రి పరమేశ్వర., ప్రముఖ సినీ నటి రమ్యకృష్ణలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## అడ్మిషనులు పొందిన ప్రతి విద్యార్థికి వసతి కల్పించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టీటీడీ అనుబంధ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని సీపీఐ నాయకలు డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొంది రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థినులకు వసతి కల్పించకపోవడం దారుణమన్నారు. రాయలసీమలోని పలు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థినుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందన్నారు. వందలాది మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు వివిధ ప్రజా ప్రతినిధుల ఎమ్మెల్యే లేఖలను పట్టుకొని కాళ్లు అరిగేలా టీటీడీ అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయడానికి కాలయాపన చేస్తున్నారని తక్షణమే భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, కేవై రాజా, ఆర్.బలరాం, మహేంద్ర, గోవింద్ స్వామి, రామచంద్రయ్య, వెంకటేష్, ప్రమీలమ్మ, పార్వతి పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రపంచంలో విద్యార్థులు జ్ఞానసముపార్జనకు ఆసక్తి చూపాలి

### సీతమ్స్ కళాశాలలో నేషనల్ స్పేస్ డే కార్యక్రమం
### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నేటి వైజ్ఞానిక ప్రపంచంలో విద్యార్థుల్ జ్ఞాన సముపార్జనకు ఆసక్తి చూపాలనిలో జిల్లా కలెక్టర్




సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరులోని సీతమ్స్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ స్పేస్ డే బుధవారం, గురువారం నిర్వహించే కార్యక్రమాలకు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏఆర్‌ఎల్ డైరెక్టర్ డా.అమిత్ కుమార్ పాత్రా, షార్ జీఎం కృతివాసన్, కళాశాల ప్రిన్సిపల్ వెంకట చలపతి, కళాశాల సెక్రటరీ బద్రీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2023వ సంవత్సరంలో చంద్రయాన్-3ని విజయవంతంగా ప్రయోగించిన సందర్భంగా నేషనల్ స్పేస్‌డే కార్యక్రమం జరుపుకుంటున్నామని తెలిపారు. రెండు రోజులు నిర్వహించనున్న ఈకార్యక్రమంలో దాదాపు 2,000 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. ప్రపంచం సాంకేతికమయం అయిందని, వైజ్ఞానిక ప్రపంచంలో ఇమడాలంటే విద్యార్థులు తరగతి గదులలో విద్యతో పాటు అదనంగా జ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు. విద్యార్థులు 9వ తరగతి నుండే అదనంగ్జానంసంపాదించుకోవడానికి ఆసక్తి చూపాలన్నారు. అందుకు అవసరమైన సమాచారం పుస్తకాలతో పాటు ఇంటర్నెట్ ద్వారా కూడా తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేషనల్ అటామిక్ రీసెర్చ్ లాబొరేటరీ సహకారంతో విద్యార్థులకు త్వరలో 50రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎస్‌హెచ్‌ఏఆర్ షెడ్జి ఎం.కృతి వాసన్, మాట్లాడుతూ ఇటీవల జీఎస్‌ఎల్‌వి-ఎఫ్16 ప్రయోగం విజయవంతమైందన్నారు. ఇస్రో చరిత్రలో ఈ ప్రయోగం ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. రాబోయే రోజులలో చంద్రయన్-4 ప్రయోగానికి శ్రీకారం చేపడుతామన్నారు. పలువురు వ్యక్తులు అంతరిక్షంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో రాకెట్ లాంచింగ్, క్విజ్ ప్రోగ్రామ్ ఉంటుందని, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజ్ఞానం సంపాదించుకోవాలన్నారు. క్విజ్ కార్యక్రమాలను, సాంకేతిక కార్యక్రమాల్లోనూ వివిధ సంస్థల్లోని విద్యార్థులు పాల్గొని తమ నమూనాలను ప్రదర్శిస్తున్నారు. ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, యుజి, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 6000 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనాలని భావిస్తున్నారు.



# హాస్టల్ వసతి పెంపునకు ఆదేశాలు

### ప్రాతిపదికన పూర్తి చేయాలి : టీటీడీ చైర్మన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో సీటు పొందిన విద్యార్థినులకు హాస్టల్ వసతి పెంచుతూ, అవసరమైన సౌకర్యాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను టీటీడీ ఛైర్మన్ బీఆర్. నాయుడు ఆదేశించారు. కళాశాలలో విద్యార్థినుల సమస్యలు తన దృష్టికి రావడంతో బుధవారం టిటిడి చైర్మన్, టిటిడి బోర్డు మెంబర్



జి.భానుప్రకాష్ రెడ్డి ఎస్వీడబ్ల్యూ కళాశాలను సందర్శించి జేఈఓ వీరబ్రహ్మంతో కలసి పరిశీలించి ప్రిన్సిపల్‌తో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కళాశాలలో అత్యవసరమైన పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కళాశాలలో విద్యార్థినుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, విద్యార్థినులు ప్రాథమిక అవసరాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కళాశాలలోని సమస్యలను టిటిడి జేఈఓ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తన దృష్టికి తీసుకువచ్చారని, సమస్యలపై నివేదిక తయారు చేయాలని సూచించారు. విద్యార్థినులు చదువుకునేందుకు కళాశాల పరిసరాలు బాగున్నాయని, ఉత్తీర్ణత శాతం ఆశించిన స్థాయికి మించి ఉందని ప్రిన్సిపల్‌ను ఆయన అభినందించారు. ప్రధానంగా విద్యార్థుల హాస్టల్ సామర్థ్యాన్ని, వసతి సౌకర్యాన్ని పెంచాలని, వైద్య సౌకర్యాలు, వేడి నీటికోసం సోలార్ వాటర్ హీటర్స్, ఈ-లెర్నింగ్ సెమినార్ హాల్ ఏర్పాటు, హాస్టల్లో మరమ్మతులు, ఫిజికల్‌ఎడ్యుకేషన్ సౌకర్యం తదితర అంశాలపై అధికారులు నివేదిక తయారు చేసి కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన అధికారులతో కలిసి కళాశాల పరిసరాలను, వంట గది, హాస్టల్ గదులను తనిఖీ చేశారు. ప్రిన్సిపల్ భువనేశ్వరి టిటిడి చైర్మన్ బిఆర్.నాయుడు, పాలకమండలి సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి, జేఈఓ వీరబ్రహ్మంను జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిఈవో వెంకటసునీల్, ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరి, ఎస్‌ఈ మనోహరం, అధికారులు పాల్గొన్నారు.

# రేపు కాణిపాకంనకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి రాక

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జి వి.గోపాల్ కృష్ణారావు ఈనెల 8న జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైకోర్టు జడ్జి ఆగస్టు 8న శుక్రవారం ఉదయం 10 గంటలకు కాణిపాకం విచ్చేసి కుటుంబ సమేతంగా వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకుంటారని, అనంతరం ఆలయ గెస్ట్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకుని ఉ.11.30 గంటలకు తిరుచానూరు బయల్దేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# విద్యుత్ షాక్‌కు గురై లారీ డ్రైవర్ మృతి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఎంజీఎం హాస్పిటల్ భక్త కన్నప్ప సర్కిల్ వద్ద పిచ్చాటూరు మండలం కీళ్లపూడి గ్రామానికి చెందిన చిరంజీవి 35 సంవత్సరాలు గుర్తించారు. రేణిగుంట నుండి శ్రీసిటీకి కంటైనర్‌ను తరలిస్తుండగా విద్యుత్ వైర్లు లారీకి తగిలింది. లారీ నుండి కిందకు దిగే ప్రయత్నంలో విద్యుత్ షాక్కు గురైన డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద ఘటనపై శ్రీకాళహస్తి టూటౌన్ పోలీసులు విచ్చరణ జరుపుతున్నారు.



# 15వ ఆర్థిక కమిషన్ నిధులతో మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరెట్, మేజర్ న్యూస్:** జిల్లాలో 15వ ఆర్థిక కమిషన్ నిధులు జిల్లా పరిషత్ సాధారణ నిధుల కింద



తాగునీటి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జడ్పీ కార్యాలయంలోనే ఎన్టీఆర్ సమావేశం మందిరంలో జిల్లాలోని 15 ఆర్థిక సంఘం ద్వారా వివిధ మండలాలకు వచ్చిన నిధులను, మండలాలలో వివిధ అభివృద్ధి పనులు ఎలా చేపడుతున్నారు, వివిధ మండలాల్లో పనులు ఎలా జరుగుతున్నాయని వాటిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రవి ప్రకాష్‌నాయుడు, ఎస్‌ఈ ఆర్డబ్ల్యూఎస్ విజయ్‌కుమార్, పంచాయతీరాజ్‌ఎస్‌ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓలతో, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 15వ ఆర్థిక కమిషన్ నిధులు, జిల్లా పరిషత్ సాధారణ నిధుల కింద గ్రామాలలో తాగునీటి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. హౌసింగ్ కాలనీలలో లేఔట్లలో సమస్యలు ఉన్నట్లయితే వాటిని ఎంపీడీవోలు తహసీల్దార్లతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎంపీడీఓలు మండల స్థాయిలో పలు అభివృద్ధి పనులకు నివేదికలు తయారు చేసి జడ్పీ సీఈఓ వారికి సమర్పించాలన్నారు. ఎన్టిఆర్ హౌసింగ్ నిర్మాణాలలో మౌలిక వసతులు ఖచ్చితంగా ఉండాలని, ఆశాఖ అధికారులు త్వరితగతిన నాణ్యమైన పనులు చేపట్టాలని ఆదేశించారు. వివిధ గ్రామాలలో ఏమైనా పనులు జరగకపోతే అట్టి వాటి వివరాలను జడ్పి సీఈఓకి తెలియజేసి నివేదిక సమర్పించాలన్నారు. ప్రతి నియోజక వర్గానికి సంబంధించిన డేటా క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను లేఖ రూపంలో జడ్పి సీఈఓకి అందజేయాలన్నారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన పనులలో రూ.146 కోట్ల అంచనా విలువగల 204, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా తాగునీటికి రూ.93.17 కోట్ల అంచనా విలువగల 257 పనులు పెండింగ్‌లో ఉన్నాయని, నిర్దేశిత కాలంలోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### వెటర్నరీలో పాలన అస్తవ్యస్తం

# యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చే విధంగా పాలన

### గీత దాటి వీసీ వివాదాస్పద నిర్ణయాలుతో రాజకీయ రగడ
### ఇన్‌చార్జ్ వీసీ రిజిస్ట్రార్‌ను మూడు నెలల కాలవ్యవధిలో నియామకం ఉందా
### వీసీ నిర్ణయాలతో రగిలిపోతున్న వెటర్నరీ యూనివర్సిటీ అధ్యాపకులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వెటర్నరీ కళాశాలలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఇన్‌చార్జ్ వీసీ



యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చే విధంగా పాలన చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు నిదర్శనం నెలల వ్యవధిలో రిజిస్ట్రార్‌ను నియమిస్తూ వీసీ ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నత లక్ష్యాలతో అప్పటి ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పశువైద్య విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో ప్రతిష్టాత్మక ఏర్పాటు చేశారు. కానీ ఆ లక్ష్యాన్ని నీరుగారుస్తూ యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చే విధంగా వెటర్నరీలో పాలన సాగుతోంది. ఇందుకు ప్రధాన కారణం ఇప్పటివరకు రెగ్యులర్ విసిను నియమించకపోవడం ప్రధాన కారణం. ఇందులో భాగంగానే వెటర్నరీ యూనివర్సిటీకి పూర్తిస్థాయిలో వీసీని నియమించకపోవడం గమనార్హం. విసి నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. డీన్ల స్థాయి నుంచి అధికారుల వరకు గత ఏడాదిగా ఇంచార్జీ పాలనే యూనివర్శిటీలో కొనసాగుతోంది. దీంతో నిబంధనలకు అనుగుణంగా పూర్తిస్థాయి నిర్ణయాలు తీసుకోలేక, గీతదాటి ఇంచార్జీలు వివాదస్పద నిర్ణయాలు తీసుకుంటున్నారు. అధికారులు రాజకీయ వైషమ్యాలతో గ్రూపులుగా ఏర్పడి యూనివర్శిటీ ప్రతిష్టను దిగజార్చే పరిస్థితిని తీసుకొచ్చారు. పాలకమండలి లేకపోయినా ఇంఛార్జీ హెూదాలో అధికారులు వివాదస్పద నిర్ణయాలు తీసుకోవడం పట్ల విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**విరుద్ధంగా రిజిస్ట్రార్ నియామకం...** వెటర్నరీ యూనివర్శిటీలో ఆరునెలల కాలవ్యవధితో బోర్డు అనుమతులు తీసుకుంటామంటూ రిజిస్ట్రార్‌ను నిబంధనలకు విరుద్ధంగా నియమించినట్లు సోమవారం రాత్రి ఆగమేఘాల మీద గుట్టుచప్పుడు కాకుండా ఉత్తర్వులు జారీ చేశారు. ఇంఛార్జ్ వీసీకు కేవలం మూడునెలల కాలవ్యవధితో మాత్రమే రిజిస్ట్రార్‌ను నియమించే నిబంధన ఉంది. అయితే రాజకీయ ఒత్తిళ్ల కారణంగానో లేక అవగాహన రాహిత్యంతోనో ఆరు నెలల కాల వ్యవధితో రిజిస్ట్రార్‌ను నియమించారు. ఆ హెూదాకు అర్హులైన అధికారులు యూనివర్శిటీలో ఉన్నప్పటికీ గన్నవరం ఆ హెూదాకు దిగుమతి చేసుకోవడం ఏమిటో అర్థం కాలేదని యూనివర్శిటీలో చర్చనడుస్తోంది. ఇంఛార్జ్ వీసీ తీసుకుంటున్న నిర్ణయాలతో ఇప్పటికే చాలా వరకు నష్టపోయామని, ఇకనైనా పాలనను గాడిలో పెట్టడానికి పాలకమండలితో పాటు శాశ్వత వీసీను నియమించాలని పలువురు కోరుతున్నారు.

**వర్శిటీలో కుట్ర రాజకీయాలు...** గడ ఏడాదిగా యూనివర్శిటీలో పరిశోధనలు పూర్తిస్థాయిలో స్థంభించిపోయాయి. రాజకీయ కుట్రలతో పాలన అస్తవ్యస్తంగా మారింది. యూనివర్శిటీలో అధికార స్థాయి పదువులన్నీ ఆ సామాజిక వర్గానికే చెందినవారే కావడంతో రాజకీయాలు తప్ప వర్శిటీ అభివృద్ధిపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# విద్యార్థుల ప్రాణాలు పోయేదాకా పట్టించుకోరా?

**పిల్లలకు ప్రమాదాలు జరిగితే బాధ్యులెవరు?**
**నిర్మాణం జరుగుతున్న భవనాల్లోనే తరగతులు నిర్వహణ**
**దుమ్ము..దూలితో రోగాల బారిన పడుతున్న విద్యార్థులు**
**అనుమతులు లేకుండానే భవన నిర్మాణాలు**
**పట్టించుకోని అధికారులు**




**కుప్పం, మేజర్‌న్యూస్:** భవనాలు నిర్మాణాలు జరుగుతుండగా తరగతులు నిర్వహిస్తే జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యాలని, భవనాలు పూర్తి కాకుండా తరగతులు నిర్వహణకు విద్యాశాఖ అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారంటూ స్కూల్ విద్యార్థుల తల్లి తండ్రులు, స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కుప్పం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 35 పాఠశాలకు పైన ఉన్నాయి ఇందులో సుమారు 25 వేల వరకు విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. సగానికి పైగా పాఠశాలలో నిర్మాణం జరుగుతున్న భవనాల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నిర్మాణ భవనాల నుంచి దుమ్ముదూలి వల్ల విద్యార్థులు రోగాల బారిన పడుతున్న విద్యాశాఖ, మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల తీరుకు సంబంధించిన పాఠశాల యాజమాన్యం ఇచ్చే మామూళ్ళే కారణమని కొంతమంది విమర్శిస్తున్నారు.

**నిర్మాణాలు జరుగుతున్న భవనాల్లోనే తరగతులు**

మున్సిపాలిటీ పరిధిలో చాలా ప్రైవేట్ పాఠశాలలకు తరగతులు భవనాలు కొరత ఉంది. ఇందులో సగానికిపైగా పాఠశాలలు సంవత్సరాలు తరబడి నిర్మాణాలు చేపడుతున్నారు. తరగతులు నిర్వహణ ఓవైపు, మరో వైపు భవననిర్మాణాలు కొనసాగిస్తూ విద్యార్థుల ఆరోగ్యంపై చలగాటమాడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 35 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 25 వేల మందికి పైగా విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. కొన్ని పాఠశాలలో ఒకటి అర తప్ప మిగిలిన పాఠశాలలకు తరగతి గదులే లేవు. ఉన్న రెండు, మూడు గదులలోనే పదుల సంఖ్యలో విద్యార్థులను కుక్కి వారి భవిష్యత్తుపై చలగాటమాడుతున్నారు. మరికొన్ని పాఠశాలల విషయంకు వస్తే ఓవైపు తరగతులు నిర్వహణ.. మరోవైపు తరగతులపైన మరో అంతస్తు నిర్మాణాలు చేపడుతున్నడంతో విద్యార్థులు నిత్యం దుమ్ము ధూళి ఇతరవ్యర్థాల నడుమ చదువులు కొనసాగించాల్సివస్తుంది. ఉదాహరణకు కుప్పం పట్టణంలోని ప్రజ్ఞ ఇన్నోవేటివ్ పాఠశాలకు భవన నిర్మాణాలపరంగా ఎలాంటి అనుమతులు లేకపోయినా ఒకటి రెండు అంతస్థల్లో తరగతులు నిర్వహిస్తున్నారాని సమాచారం. ఈ ఏడు తరగతి గదులు చాలక పోవడంతో మూడు అంతస్తు నిర్మాణాలు చేపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఒకటి రెండు అంతస్తుల్లో తరగతులు, మూడో అంతస్తులో నిర్మాణాలు చేపడుతుండడంతో నిత్యం విద్యార్థులు సిమెంటు మట్టితో సావాసం చేయాల్సి వస్తుంది. కొన్ని మార్లు భవనాలపై నుంచి రాళ్లు చెక్కలు పడుతూ విద్యార్థులు గాయపడిన సంఘటనలు సైతం ఉన్నట్టు సమాచారం. తల్లిదండ్రులు ఇదేమని ప్రశ్నిస్తే వారిని కాళ్లు చేతులు పట్టుకుని ఈ విషయం బయటకు రాకుండా సర్దుబాటు చేసుకుంటున్నారు. చిన్నచిన్న గాయాలు అయితే ఓకే గాని ఏదైనా పెను ప్రమాదం సంభవించి విద్యార్థులు ప్రాణాలమీదకు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లి దండ్రులు, స్థానిక జనం ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

**రోగాల బారిన పడుతున్న విద్యార్థులు...** మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని పాఠశాలలో నిత్యం నిర్మాణాలు చేపడుతుండడంతో పెద్ద ఎత్తున కాలుష్యం వెలబడుతుంది. విద్యార్థులు ఈ కాలుష్యంనడుమనే చదువులు సాగించాల్సి ఉంటుంది. సిమెంట్ వల్ల శ్వాసకోశ రోగాలు వ్యాపిస్తు వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్న పాఠశాల యాజమాన్యాలు మాత్రం పెడచెవ్విన పెడుతున్నారు. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారిని యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తు పేరిట మిన్నకుండేలా చేస్తున్నారు. దీంతో నిత్యం పాఠశాలల్లో నిర్మాణ పనులు జరుగుతూ విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.

**పట్టించుకోని అధికారులు...** ముఖ్యమంత్రి నియోజకవర్గంలో చీమ చిట్టుకుమన్నా ఇట్టే అధికారులు వాలిపోతుంటారు. కానీ ప్రైవేటుపాఠశాలల విషయంలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సరిపడా తరగతులు లేకపోయినా, అనుమతులు లేకపోయినా, సరైన వసతులు లేకపోయినా పట్టించుకోవడం లేదు. నియోజకవర్గ కేంద్రం కుప్పం మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా కొన్ని పాఠశాలలు నిత్యం నిర్మాణ పనులు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఒకటికి రెండు అంతస్తులు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న కనీసం మున్సిపాలిటీ అధికారుల సైతం ఆ వైపు చూసిన పాపాన పోలేదు. దీంతో ఆడిందే ఆటగా ప్రైవేటు పాఠశాలల తీరు తయారయింది.

**ప్రైవేటు పాఠశాలలో కొరబడిన వసతులు...** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలలో 90% కనీస వసతులు కరువై విద్యార్థులు సతమతమవుతున్నారు. నీటి సదుపాయం, తరగతి గదులు, టేబుళ్ళు, క్రీడా మైదానం, విశాలమైన భవనాలు లాంటివి ఉండాలని నిబంధనలు చెబుతున్నాయి. కానీ సగానికి పైగా పాఠశాలలో ఇదేమి కనబడక గచ్చితేలిన నేలపైనే కూర్చుని తరగతులు సాగిసాగించాల్సి ఉంటుంది. ఎక్కడా క్రీడా మైదానం లేకపోవడంతో విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఎదగడం లేదనే విమర్శలు ఉన్నాయి.తల్లిదండ్రులు అయితే కష్టపడి ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలలో తమ పిల్లలను చేర్పిస్తున్నారు.. తప్ప వసతులు విషయంలో ప్రశ్నించలేక పోతున్నారు. విద్యాశాఖ అధికారులైన స్పందించి పాఠశాలలో కనీస వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

**ప్రైవేటు పాఠశాలపై అధికారులు చర్యలేవి**
**భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు యు.గణపతి**



మున్సిపాలిటీ పరిధిలోని 35 పాఠశాలల్లో సగానికి పైగా పాఠశాలల్లో వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలాంటి పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వారు ఆడింది ఆటగా తయారైందని భారతీయ అంబేద్కర్‌సేన రాష్ట్ర అధ్యక్షులు యు.గణపతి విమర్శించారు. తరగతులు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఒక్కొక్క తరగతిలో కొన్ని పాఠశాలలు అయితే వందల వరకు విద్యార్థులను కుక్కి వారితో ఆడుకుంటున్నారని విమర్శించారు. కొన్ని పాఠశాలలో సరైన వసతులు ఫ్లోరింగ్, మరుగుదొడ్లు, మైదానాలు లేవని కళ్ళ ఎదుటే అధికారులకు కనబడుతున్న తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గణపతి విమర్శించారు. ఫీజులు అయితే వేలకు వేలు వసూలు చేస్తున్నారని వసతులు విషయాన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం మరిచాయని మండిపడ్డారు. కొన్ని పాఠశాలలో ఓ వైపు తరగతుల నిర్వహణ మరోవైపు నిర్మాణాలు చేపడుతూ విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఇలా ఉండడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయని ఇప్పటికైనా అధికారుల స్పందించి వసతులు, అనుమతులు లేని నిర్మాణాలు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీని కలిసిన తుడా ఛైర్మన్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్‌ని విజయవాడలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సురేష్ కుమార్‌ని దుస్సాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం తుడాభివృద్ధిపై చర్చించారు. తుడా లేఔట్స్, శెట్టిపల్లి భూముల సమస్యను,తిరుపతికి ఐకాన్‌గా నిర్మిస్తున్న తుడా టవర్స్ వివరాలను ప్రిన్సిపల్ సెక్రెటరీకి వివరించారు. గత ప్రభుత్వ హయాంలో తుడా నిధులను పూర్తిగా దుర్వినియోగం చేశారని, తుడాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ స్పందిస్తూ తుడా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు ఆలస్యంపై లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతిలో సిజిహెచ్ఎస్ వెల్‌నెస్‌సెంటర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినప్పటికీ ఇంత వరకు ప్రారంభించని విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు ఏడాది క్రితం ప్రకటించిన ఈ కేంద్రం సిబ్బంది నియామకం ఆలస్యం వల్ల ఇంకా ప్రారంభం కాలేదన్నారు. నిర్వాహక లోపాల వల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య సేవలు అందకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో నియామకాలు జరిగేలోగా తాత్కాలిక ఒప్పంద సిబ్బంది ద్వారా తిరుపతి సిజిహెచ్ఎస్ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని ఆయన కేంద్రాన్ని కోరారు. అదేవిధంగా తిరుపతి జిల్లా శ్రీసిటీ, నెల్లూరులో



ప్రతిపాదిత 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రులు కూడా ఇప్పటివరకు భూమిపూజ స్థాయికి కూడా రాలేదని చెప్పారు. కేంద్రం నుండి మంజూరు అయినప్పటికీ నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభం కాలేదని విమర్శించారు. తిరుపతి జిల్లాలో సత్యవేడు, తిరుమల, నాయుడుపేట, వరదయ్యపాళెం నెల్లూరు జిల్లా ముత్తుకూరుల్లో ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఇప్పటికీ ప్రారంభనికి నోచుకోలేదని, వాటి ప్రారంభం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి కార్మికులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణ అందించే ఈ సౌకర్యాలు ఆలస్యంగా రావడం బాధాకరమని పేర్కొన్నారు.

## కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, బలోపేతం చేయడమే లక్ష్యం

**కార్మికుల పక్షాన నిలబడే ఏకైక ట్రేడ్ యూనియన్ బిఎంఎస్**
**ఏ రాజకీయ పార్టీకి బిఎంఎస్ అనుసంధానం కాదు**
**మరో 6 నెలల్లో జిల్లాలో 1500 కు సభ్యత్వం చేస్తాం**
**భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్**

**తిరుపతి క్రైం, మేజర్‌న్యూస్:** జిల్లాలో కార్మికుల సంక్షేమం, వారి అభివృద్ధి, బలోపేతం చేయడమే భారతీయ మజ్దూర్ సంఘ్ లక్ష్యమని బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఆకుల సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం గాంధీ రోడ్డు లోని ఏ జీకే బిల్డింగ్‌లో ఆకుల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర కార్యదర్శి శీనప్ప చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. అనంతరం బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఆకుల సతీష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిఎంఎస్ రెండు కోట్ల 50 లక్షల సభ్యత్వం కలిగిన ట్రేడింగ్ అని చెప్పారు. ఎటువంటి రాజకీయ పార్టీలకు బిఎంఎస్ ట్రేడింగ్ యూనియన్ కు ఎలాంటి అనుసంధానం లేదని పేర్కొన్నారు. దేశంలో కోట్లాదిమంది సభ్యత్వం కలిగిన అతిపెద్ద ట్రేడ్ యూనియన్ అని చెప్పారు. వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో ఉన్న 5వేలకు పైగా యూనియన్లు బిఎంఎస్ గొడుగు కింద పని చేస్తున్నాయన్నారు. 1989లో అప్పటి కేంద్ర ప్రభుత్వమే దేశంలో కోట్లాది మందితో సభ్యత్వం కలిగిన ఏకైక ట్రేడ్ యూనియన్ బిఎమ్ఎస్ అని ఆనాడే చెప్పడం జరిగిందన్నారు. సంస్థలలో, కార్పొరేట్ కంపెనీలలో, ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు యాజమాన్యంకు ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సమన్యాయంగా పనిచేసేదే బిఎంఎస్ అని చెప్పారు. ఉత్తరాది రాష్ట్రాలలో భారతీయ మజ్దూర్ సంఘ్ నేతృత్వంలోనే డ్వాక్రా సంఘాలు నడుస్తున్నాయన్నారు. ముఖ్యంగా పంజాబ్ హర్యానా రాజస్థాన్ గుజరాత్‌లతో పాటు మిగిలిన ఉత్తరాది రాష్ట్రాలలో కార్మికులకు అండగా నిలిచేది బిఎంఎస్ అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న రైల్వే, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ లతోపాటు మరికొన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలలో బిఎంఎస్ కార్మికులే అత్యధికంగా ఉన్నారని చెప్పారు.

**మరో 6 నెలల్లో జిల్లాలో 1500కు సభ్యత్వాన్ని పెంచుతాం**

తిరుపతి జిల్లా అధ్యక్షులుగా తాను బాధ్యతలు చేపట్టిన నాటినుండి వచ్చే ఆరు నెలల్లోగా 1500 సభ్యత్వం చేసి తీరుతామని శపథం చేశారు. ఇప్పటివరకు జిల్లాలో 575 మంది మాత్రమే సభ్యులు ఉన్నారని, ఆ సంఖ్యను మూడు రెట్లు ఎక్కువ చేస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని కార్పొరేట్ సంస్థలతో పాటు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న



కార్మికులను కలసి యూనియన్ నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఏది ఏమైనా ఎలాంటి రాజకీయ పార్టీలకు అనుసంధానంగా లేకుండా పనిచేసే ఏకైక కార్మిక యూనియన్ భారతీయ మజ్దూర్ సంఘ్ ఒకటేనని ఆకుల సతీష్ కుమార్ తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుల సతీష్ కుమార్ ను జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, సన్నిహితులు స్నేహితులు శుభాకాంక్షలతో ముంచేత్తారు.

**నూతన కార్యవర్గం ఇదే...** జిల్లా అధ్యక్షులు.. ఆకుల సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు.. జే. జయప్రకాష్ (శ్రీహరికోట), శివ శంకరయ్య (టీటీడీ), వెంకట్ రాజు (రైల్వే). జిల్లా కార్యదర్శిగా... చంద్రకాంత్ (రైల్వే), సంయుక్త కార్యదర్శులుగా... వెంకటాద్రి యాదవ్, కుమార్ (శ్రీకాళహస్తి). సంస్థాగత కార్యదర్శిగా... స్వర్ణలత (స్విమ్స్, తిరుపతి). కోశాధికారిగా... రవికుమార్. కార్యాలయ కార్యదర్శిగా.. ఉమేష్ లను నియమించారు.



## అంగన్వాడీ కార్యకర్తలు సెల్ ఫోన్లు కార్యాలయానికి అప్పగింత

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ఐసిడిఎస్ పరిధిలోని 201 అంగన్వాడీ కేంద్రాల నుంచి ఆఫీస్ మొబైల్స్ అన్ని ఆఫీస్ లో ఇవ్వడం జరిగింది. మేము మొత్తం ఫోన్స్ సెక్టార్ వైజ్ లీడర్లే వచ్చి అన్ని ఫోన్లు తీసుకొచ్చి ఆఫీస్ కి ఇవ్వడం జరిగింది కానీ ఆఫీసులో సిడిపిఓ గాని సూపర్వైజర్స్ గాని ఎవరూ లేరు వాళ్ళు ఫోన్స్ తీసుకోవడానికి నిరాకరించారు ఇక్కడ ఉన్న సిబ్బంది కూడా ఫోన్లు తీసుకోము అని చెప్పడం జరిగింది కానీ మేము వాటి అన్నిటిని ఒక అట్ట బాక్సులో వేసి ఆఫీసులోనే పెట్టేసినాము రేపటి నుంచి మేము 201 సెంటర్ నుంచి ఏ డేటాలు మేము ఆన్లైన్లో చెయ్యము మొత్తం మేము రికార్డు పరంగానే రాస్తాము తప్ప మాకు ప్రభుత్వం పిలిచి మమ్మల్ని చర్చలు కూర్చొని మా డిమాండ్స్ అన్ని పరిష్కరించి వారికి మాకు 5జి మొబైల్స్ ఇచ్చే వారికి మేము ఏ వర్క్ చేయము రేపటి నుంచి ఆన్లైన్ డేటాలన్నీ మేము ఏది చేయమని ప్రభుత్వానికి హెచ్చరిస్తా ఉన్నాము. సి ఐ టి యు ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి మమత, అధ్యక్షురాలు విజయ,లక్ష్మీనరసమ్మ,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** శంకర్రాయలపేట మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు పెద్దపంజాణి మండల వైద్యాధికారి డాక్టర్ మురళి తెలిపారు.డాక్టర్ అర్పిత ద్వారా నిర్వహించబడిన కంటి పరీక్ష శిబిరంలో విద్యార్థినిలకు కంటి పరీక్షల నిర్వహించామన్నారు.

## అన్నదాత సుఖీభవ ఫిర్యాదులు ఆన్లైన్‌లో నమోదు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజుపల్లి గ్రామ సచివాలయంలో అన్నదాత సుఖీభవ నగదు జమ కాని రైతుల నుండి రైతు సేవ కేంద్రం అధికారి చంద్ర నాయక్ పిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ లో ఫిర్యాదులు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రిజ్వానా, నాయకులు భాను ప్రతాప్ రెడ్డి, మంజునాథ రెడ్డి, నాగరాజ యాదవ్ , రాజేష్. సచివాలయ సిబ్బంది గోపి, మోహన్, అరుణ కుమారి పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహించాలి



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహించాలని బహుజన సేవా సమితి నాయకులు తహసిల్దార్ పార్వతిని కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి నెలలో మానిటరింగ్ సమావేశం నిర్వహిస్తామని పార్వతి నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేవా సమితి నాయకులు బ్యాంకు రెడ్డప్ప, కృష్ణమూర్తి, గంగాధర, ఎమ్మార్పీఎస్ గోవిందు పాల్గొన్నారు.

## 13న వెదురుకుప్పం వారపు సంత వేలంపాట నిర్వహణ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పంలో వారపు సంత, షాపింగ్ కాంప్లెక్స్ గదులకు వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కోదండరామిరెడ్డి తెలిపారు. వెదురుకుప్పం గ్రామపంచాయతీ పరిధిలో వివిధ ఆదాయం నిచ్చు వనరులు వారపు సంత, ఓల్డ్ షాపింగ్ కాంప్లెక్స్, న్యూ షాపింగ్ కాంప్లెక్స్ గదులకు 2025-26 వ ఆర్థిక సంవత్సరానికి సెప్టెంబర్ 1 నుండి 2026 మార్చి 31 వరకు అనగా ఏడు నెలలు కాల పరిధికి వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు. వేలంలో పాల్గొన్నదలచిన వ్యక్తులు వారపు సంత వేలంకు సంబంధించి 50వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలన్నారు. అదే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ గదులకు నిర్వహించు వేలంపాటలో పాల్గొనదలచిన వ్యక్తులు ఐదు వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలన్నారు. వేలంలో ఎక్కువ పాట పాడిన పాటదారుడు ఏడు రోజుల్లోపు మొత్తం పైకం చెల్లించాలన్నారు. నిబంధనలను ప్రతి ఒక్కరూ గుర్తించుకొని వేలంపాటలో పాల్గొనాలని తెలియజేశారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సారధ్యం కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

**- బిజెపి నేత కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా బాధ్యత స్వీకరించిన పి వి న్ మాధవ్ తిరుపతి పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం సమావేశం మధు హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయుట కార్యకర్తలను కలిసే దానికి రాష్ట్ర పర్యటనలో భాగంగా తిరుపతి పర్యటన ఆగస్టు 12వ తేదీ ఉదయం 9 గంటలకు లీలామహల్ సర్కిల్ నుండి కచాపి ఆడిటోరి వరకు పాదయాత్ర జరుగుతుందని ర్యాలీ ఇన్చార్జి కోల ఆనంద్ తెలిపారు. కావున శ్రీకాళహస్తి నియోజకవర్గంలొ భారతీయ జనతా పార్టీ అభిమానులు, నరేంద్ర మోడీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని సారధ్యం కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు విశిష్ట సేవలు

**- సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ చందు రాణి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా సఖివన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు విశేష సేవలు అందించడం జరుగుతుందని సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ చందు రాణి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రమైన చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల వన్ స్టాప్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అడ్మిన్ చందు రాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర డైరెక్టర్, చిత్తూరు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వరి సూచనల మేరకు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో గల కళాశాలలు, గ్రామాలలో సైతం ప్రీ మ్యారిటల్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సఖి వన్ స్టాప్ సెంటర్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వహిస్తాయని ఈ కేంద్రాలు వివిధ రకాల హింసలకు గురైన మహిళలకు సహాయం చేయడానికి ఏర్పాటు చేయబడ్డాయని, చిత్తూరు జిల్లా వన్ స్టాప్ సెంటర్ 2017 వ సంవత్సరంలో ప్రారంభించారని అప్పటినుంచి ఇప్పటివరకు దాదాపు 2066 మహిళలకు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా విశిష్ట సేవలు అందించడం జరిగిందన్నారు. బాధిత మహిళలు, అవి వివాహిత మహిళలు వన్ స్టాప్ సెంటర్ ద్వారా 24 గంటలు సర్వీసు పొందవచ్చని తెలిపారు. సఖి వన్ స్టాప్ సెంటర్‌కు నేరుగా రాలేని మహిళలు 181 ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## శ్రీ వత్సల్ గురుకుల విద్యాలయంలో.. గుడ్ టచ్-బాడ్ టచ్ పై అవగాహన



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బుధవారం తిరుపతి సమీపంలోని శ్రీవత్సల్ గురుకుల పాఠశాల నందు పాఠశాల గౌరవ అధ్యక్షుడు సతీష్ కుమార్ సూచన మేరకు జిల్లా శక్తి టీం సమన్వయంతో విద్యార్థులకు గుడ్ టచ్- బాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలను వ్యక్తిగత భద్రత అలాగే అవగాహన మరియు స్వీయ రక్షణ పై చైతన్యం కలిగించడమే ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళా పోలీస్ స్టేషన్ ఇన్చార్జి సీఐ థమీమ్ మహమ్మద్ చిన్నారులకు మోటివేషన్ ప్రసంగం చేశారు.బాలికలు మంచిచెడు స్పర్శల మధ్య తేడా తెలుసుకోవడం, తమను తాము ఎలా రక్షించుకోవాలో అదేవిధంగా విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఏఎస్ఐ గిరిజ మాట్లాడుతూ పిల్లలకు సున్నితంగా మంచి, చెడు స్పర్శల గురించి విసిదీకరించారు. పాఠశాల డైరెక్టర్ ఏవి కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ దుర్గారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని పిల్లలకు వివరించి వారిలో సురక్షిత భావం కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంత ముఖ్యమైందో వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ శాఖకు అలాగే శక్తి టీంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రోటో కాల్ మాకు వర్తించదా.. సర్పంచ్ ఆవేదన



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని 19 పంచాయితీల సర్పంచ్‌లు మాకు ప్రోటోకాల్ వర్తించదా లేక ప్రతి పక్షంలో ఉన్నాము అన్నా దానిపై కొంత మంది సర్పంచ్‌ల భాధలు వర్ణాతీతం. ప్రభుత్వాలు మారుతుంటాయి అది సహజమే కాని సర్పంచ్ అనే పిలవబడే మేము 5 సం పంచాయితీ కి ప్రథమ పౌరుడిగా ఉన్నప్పటికి గ్రామీణ ప్రాంతాలలో ఆగష్టు 1 తేదీ నుండి జరుగు తున్న తల్లి పాల వారోత్సవాలకు కూడ అక్కడ ఉన్న అంగన్ వాడి వర్కర్‌గాని వారికిపై ఉన్న అధికారులు కూడా మాకు నామ మాత్రంగా కూడా సమాచారం ఇవ్వడం లేదని మండల కేంద్రం లోని మన్నె ముత్తే రి పంచాయి తీ ప్రసిడెంట్ ఎద్దల చిన్ని రాజ ఆ వేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పేరుతో నిర్వహిస్తున్న సుపరి పరిపాలన కార్యక్రమానికి అధికారులు వస్తున్నారు. పంచాయితీలకు వస్తున్నప్పటికి స్థానికంగా ఉన్న సర్పంచ్‌లకి మాత్రం ఇష్టం ఉన్న లే క పోయిన మా గౌరవం కోసం అయిన మాకు సమాచారం ఇవ్వాలన్న ది ప్రోట్ కాల్ చెపుతుంది అయితే ప్రభుత్వ అధికారులుగాని ప్రభుత్వాలకు అనుబందంగా ఉన్న శాఖల అధికారులు కూడ ప్రోటోకాల్ పాటించక పోవడం విడ్డూరంగా ఉందని మన్నేముత్తేరి సర్పంచ్ చిన్ని రాజా తమ మనుసులో మాటను పత్రిక ముఖంగా ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.

## తిన్నెలపూడి పంచాయతీలో పారిశుద్ధ్య పనులు తనిఖీ

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తిన్నెలపూడి పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఇన్చార్జ్ ఎంపీడీవో ఏకొల్లు వేణు తనిఖీ చేశారు. పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్యం పనులను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సచివాలయ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో వేణు మాట్లాడుతూ పంచాయతీలో నిత్యం వీధులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వీధిలైట్లు నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. పంచాయతీలో తాగునీటి సమస్యలు లేకుండా సెక్రటరీ రియాజుద్దీన్ ను ఆదేశించారు. మండలంలో జరుగుతున్న పారిశుద్ధ పనులను సెక్రటరీలు ప్రతినిత్యం బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట ఇంచార్జి ఎంపీడీవో తో పాటు తిన్నెల్లిపూడి పంచాయతీ సెక్రెటరీ రియాజుద్దీన్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్తూరులో కోచ్ ఇంటర్నేషనల్ మోటర్ పంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పివిడి ట్రేడర్స్ కో డిస్ట్రిబ్యూటర్స్ ఆధ్వర్యంలో కోచ్ ఇంటర్నేషనల్ మోటర్ పంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్రాంచ్ చిత్తూరులో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాలూకా ఈస్ట్ సిఐ నిత్య బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన బ్రాంచ్ ను తాలూకా సిఐ నిత్య బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సీఐ నిత్య బాబు మీడియాతో మాట్లాడుతూ నాణ్యత కూడిన మన్నికైన కోచ్ పంప్స్ మోటర్ పైప్,, కేబుల్ ప్యానల్ సోలార్ పంప్స్ అంతర్జాతీయ నాణ్యతతో వినియోగదారులకు అందుబాటు ధరలో నూతన బ్రాంచ్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. మంచి సర్వీసు అందించడంతోపాటు నాణ్యమైన మోటార్స్ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డి ఫ్రాన్సిస్, ఏ రాజేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోనే చిత్తూరులో మొదటి బ్రాంచ్ ప్రారంభిస్తున్నామన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బ్రాంచీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సబ్మెర్సిబుల్ పంప్ సెట్స్ , ఓపెన్ వెల్ పంప్ సెట్, కంట్రోల్ ప్యానెల్, పంపు మోటార్, కేబుల్ ప్యానల్ సోలార్ పంప్స్, సింగల్ ఫేస్ సబ్మెర్సిబుల్ పంప్స్ , ఇతర కంపెనీలతో సమానంగా నాణ్యతకు ఏమాత్రం తగ్గదన్నారు. ప్రధానంగా ఏదైనా సమస్య ఉంటే సర్వీసు కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైకల్ రాజ్, చల్లదొరై, పాస్టర్ ఇన్బనాధన్, స్నేహితులు బంధువులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో కర్ణాటక హోమ్ మినిస్టర్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంనకు కర్ణాటక హోమ్ మినిస్టర్ గంగాధరయ్య పరమేశ్వర, ఎమ్మెల్సీ రామోజీ గౌడ, మాజీ ఎమ్మెల్సీ వేణుగోపాల్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి, శ్రీవారి సురేష్, షేక్ సిరాజ్ బాషా, సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్, పెరుమాళ్ చౌదరి, జయకృష్ణ, మణి పాల్గొన్నారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయులు యాదవ్, కృష్ణ స్వామి రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీకాం డిగ్రీ కళాశాలకు అటానమస్ హెూదా



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య సర్కిల్లోని సీకాం డిగ్రీ కళాశాలకు అటానమస్ హెూదా లభించిందని కళాశాల ఛైర్మన్ డాక్టర్ టి. సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఇటవలీ నాక్ బీ ప్లస్ ప్లస్ గ్రేడ్ లభించిందని, అటానమస్ కోసం దరఖాస్తు చేసుకోగా యూజీసీ కళాశాలలో విద్యా నాణ్యతా ప్రమాణాలను, మౌళిక వసతులను పరిశీలించి స్వయంప్రతిపత్తి హెూదా కల్పించిందన్నారు. తిరుపతిలో అటానమస్ హెూదా పొందిన తొలి డిగ్రీ కళాశాలగా సీకాం గుర్తింపు పొందడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలపడమే సంస్థ లక్ష్యమని, ప్రతి ఏటా పేరొందిన అంతర్జాతీయ సంస్థలు క్యాంప్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతోందన్నారు. కళాశాలలో విద్యానభ్యసించిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాలలో ఉండటం కళాశాలకు గర్వకారణమన్నారు. ఈ స్థాయికి చేరుకోవడం కోసం శ్రమించిన బోధన, బోధనేతర సిబ్బందికి అధ్యక్షులు జయలక్ష్మి, డైరెక్టర్ ప్రణీత్ అభినందనలు తెలిపారు.

## పెండింగ్ బకాయిలు ఇవ్వాలని డిమాండ్




**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం టీ తాగుదాం రండి కార్యక్రమాన్ని ఏరియా ఆసుపత్రి సిబ్బంది నిర్వహించారు. ఏపీజీఈఏ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు పెండింగ్ లో ఉన్న పీఆర్సీ ఆర్జిత సెలవుల రూపంలో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు తాలూకా సెక్రెటరీ మధుబాల, ప్రెసిడెంట్ నాగేనాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తొండవాడ రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ మెంబర్ దేవి గింజిమాల



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని తొండవాడలో ఉన్న దేశం దుకాణంను ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి గింజ మాలతనిఖీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎండియూ వాహనాలను నిలిపి వేసి తరువాత రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోఆమె రేషన్ దుకాణాలలో కార్డుదారులకు అందుతున్న నిత్యవసర సరుకులనాణ్యతను స్వయంగా పరిశీలించారు. అక్కడున్న ప్రజలను నేరుగా పంపిణీ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. డీలర్ చక్కెర కోసం ఎంత డబ్బులు తీసుకుంటు న్నాడని అడగగా డీలర్ 17 రూపాయలు మాత్రమే తీసుకుంటున్నారని లబ్దిదారులు తెలిపారు. రేషన్ షాప్ లో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం, చక్కెరను కార్డుదారులకు పంపిణీ చేసిన ఫుడ్ కమిషన్ మెంబర్.ప్రతి నెల 1వ తేదీ నుండి 15 తేదీ వరకు కచ్చితంగా కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీచేయాలి. రేషన్ డీలర్ల మీద ఏదైనా ఫిర్యాదు వస్తే తగిన చర్యలు తీసుకుంటాం. తొండవాడ రేషన్ దుకాణంలో నిత్యవసర సరుకులు పంపిణీ పై హర్షం వ్యక్తం చేసిన ఫుడ్ కమిషన్ మెంబర్ దేవి గింజిమాల.ఈ కార్యక్రమంలో జిల్లా డీఎస్ఓ శేషచల రాజు, సి.ఎస్.డి.టి సురేంద్ర, గోడౌన్ డిటి ప్రసాద్, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్ గా చంగల్ రాయులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్కేవిబీ పేట పంచాయతీ చెందిన చంగల్ రాయల్‌లు సింగిల్ విండో డైరెక్టర్లుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ నియమితులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విప్ మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ కార్యకర్తల తరపున నా యొక్క కృతజ్ఞతలు తెలిపారు.

## సైలెన్సర్లు, హారన్ లను మెకానిక్‌లు అమరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**- ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ మాచారి**



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :**

నగరంలో పెరుగుతున్న శబ్ద కాలుష్యాన్ని అరికట్టేందుకు నల్లగొండ వారి పల్లెలో ఉన్న మోటార్ వాహనాలలో అవసరంలేని ధ్వని హారన్లు, సైలెన్సర్లను అమర్చితే అటువంటి మెకానిక్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణమాచారి టు వీలర్ మెకానికులకు హెచ్చరించారు. బుధవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ సిఐ సంజీవ్ కుమార్ అధ్యక్షతన నగరంలోని టూ వీలర్ మెకానికులతో డి.ఎస్.పి రామకృష్ణమాచారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ శబ్ద కాలుష్యం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని, వాటిని దృష్టిలో పెట్టుకొని మెకానికులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఎవరైనా టు వీలర్ల యజమానులు సైలెన్సర్లు, హారన్ లను అమర్చుమని ఒత్తిడి తెస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజల సహకారం వల్లనే ట్రాఫిక్ నిబంధనలు సమర్థవంతంగా అమలు అవుతాయని అందుకు మెకానికులు కూడా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐలతో పాటు, స్టేషన్ రైటర్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, మెకానిక్ యూనియన్ల నాయకులు మునిరెడ్డి, ప్రభు, గురువాచారి, మోహన్, సింధు, సాయి, వేలు, లుక్కి లు పాల్గొన్నారు.

## 6 నెలల్లో కొత్తపేట అభివృద్ధి పనులతో రూపు రేఖలు మారబోతున్నాయి

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్. మునిరత్నం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణం కొత్తపేట పరిధిలో అభివృద్ధి పనులు ప్రారంభం అయింది.కొత్తపేట అభివృద్ధికి స్థానిక ప్రజలు సహకరించాలంటూ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం నాడు స్థానిక పెద్దపల్లి గంగమాంబ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశం విజయవంతం కావడంతో బుధవారం అభివృద్ధికి సంబంధించిన పనులను ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, యూనిట్ ఇంచార్జి ముఖేష్ ల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ భవనాన్ని పడగొట్టడానికి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు రాజకుమార్ లు విచ్చేశారు. ముందుగా వీరు కొత్తపేట అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకం లేకుండా జరగాలని కోరుతూ స్థానిక వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు, ప్రజలతో కలిసి మార్కెట్ యార్డ్ వద్దకు చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ స్వయంగా మార్కెట్ యార్డు ప్రహరీ గోడను పగలగొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తపేట అభివృద్ధికి గత పాతికేళ్ళుగా ప్రజలు ఎదురుచూస్తున్నారని, ముఖ్యంగా స్థానిక ప్రజలు రోడ్డు సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కొత్తపేట అభివృద్ధికి ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఇందుకు సహకరిస్తున్న ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, స్థానిక నాయకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాస రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, కౌన్సిలర్లు హంస సోమశేఖర్, జిమ్ దాము, సోమశేఖర్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు బెండనకుప్పం బాబు, మంజునాథ్, రాజారామ్, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, శెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ రీటా ఎల్లప్ప, మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కదిరప్ప, 11వ క్లస్టర్ కో ఇన్చార్జి తిరుమగళ్, యూనిట్ ఇన్చార్జిలు ముఖేష్, డీకే పల్లి మణి, నభి, టీఎన్ఎస్ఎఫ్ మునెప్ప, పట్టణ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, టిడిపి ఎస్టి సెల్ అధ్యక్షులు నాగభూషణం, షాది మహల్ మాజీ చైర్మన్ అన్వర్ భాష, కొత్తపేట వాసు, గణపతి తదితర నాయకులతోపాటు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి రూ. 64 లక్షలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల అడవి బూదుగూరు హరి జనవాడ యందు రెండు అదనపు తరగతి గదులు , ప్రహరీ గోడ నిర్మాణాల కోసం వివిధ మేజర్ రిపేర్ల కోసం బుధవారం భూమి పూజ నిర్వహించారని ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రాజారాం మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కృతనిచ్చయంతో ఉందని మౌలిక వసతితో పాటు నాణ్యమైన విద్యను అందించడం ఆంధ్రప్రదేశ్ ను నాలెడ్జ్ హబ్బుగా తీర్చిదిద్దడం తీర్చిదిద్దడంలో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి సుమారు 64 లక్షల రూపాయలను కడ పిడి మంజూరు చేయడం హర్షణీమమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ కృష్ణమూర్తి , మాజీ సర్పంచ్ చిట్టిబాబు,తెలుగుదేశం పార్టీ పంచాయితీ అధ్యక్షులు గణేష్ బాలకృష్ణ ,శరవణ ప్రకాశ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాశుపతాస్త్ర సంపాదనకు అర్జునుడి ఘోర తపస్సు

**- అలరించిన అర్జునుడి శివ స్తోత్రాలు**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎన్ఆర్ కమ్మపల్లి లో నిర్వహిస్తున్న 59వ మహాభారత వార్షికోత్సవాల సందర్భంగా బుధవారం పాశుపతాత్ర సంపాదన కోసం అర్జునుడు చేపట్టిన ఘోర తపస్సు భక్తులను ఎంతగానో అలరించింది. తపస్సు సమయంలో అర్జున పాత్రధారి ఆలాపించిన శివ స్తోత్రాలు అందరిని ఆకట్టుకున్నాయి. తపస్సు భాను చుట్టూ సంతానంలేని మహిళలు చన్నీటి స్నానమాచరించి తడి బట్టలతో వరపడ్డారు. అర్జున తపస్సు కార్యక్రమానికి తిరుపతికి చెందిన గాలి వేణుగోపాల్ నాయుడు ఆనందమ్మ కుటుంబ సభ్యులు పవన్ కుమార్ జీవన్ కుమార్ ఉభయదారులుగా వ్యవహరించారు. మూడుపూటలా ఎన్ ఆర్ కమ్మపల్లి గ్రామానికి చెందిన దద్దాల శంకర్‌నాయుడు కోమలమ్మ కుటుంబ సభ్యులు హనుమంతనాయుడు మాలతి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రధాన అర్చకులు హరి ఆచారి, అర్చకులు అరవింద్ ఆచారి, దివంగత అర్చకులు బ్రహ్మర్షి వెంకటరత్న మాచారి శిష్య బృందం ద్రౌపతి మాతకు పాండవులకు పరివార దేవత లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.హరికథ భాగవతారని జ్యో ష్ణా రాకయుక్తంగా హరికథ గానం చేశారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళా నాట్య మండలి వారు పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు. ధర్మకర్త రమేష్ ,గ్రామ పెద్దలు భక్తులకు ఎలాంటి సమస్యల తలత్తెకుండా చర్యలు చేపట్టారు.

## రైతులకు జీలగలు పంపిణీ




**వాకాడు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు వివిధ రకాల విత్తనాలనువాకాడు మండలం అగ్రికల్చర్ అధికారి దీప అందజేశారు. బుధవారం వాకాడు ఒకటవ సచివాలయంలోని ఏవో దీప మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశం మేరకు వాకాడు మండలంనకు వచ్చినటువంటి 400 క్వింటాల జీలగలను అర్హులైన రైతులకు అందచేశామన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ గ్రామ సహాయకులు దినేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చిత్తూరు ఉమ్మడి జిల్లా బాడ్మింటన్ కమిటీ ఎన్నిక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మహిళా డిగ్రీ కళాశాల గ్రౌండ్ ప్రాంగణంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా సబ్ జూనియర్స్. సీనియర్స్ జిల్లా జట్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా కోలా విశాలాక్షి. గుడ్లూరు మయూరి. టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి, కొట్టె సాయి. గరికపాటి చంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంనకు చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ వెంకటస్వామి అసోసియేషన్ సభ్యులు సీనియర్ క్రీడాకారుడు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి బాలాజీ ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్ జూనియర్స్ బాలురు డి లక్ష్మీ నరసింహారెడ్డి నగరి. ఎం హేమంత్ శ్రీకాళహస్తి, రక్షణ్(నగిరి, దర్శన్ శ్రీకాళహస్తి. దిలీప్ శ్రీకాళహస్తి. భరత్ శ్రీకాళహస్తి. జంబాడ నికాష్ నాగరాజు కుప్పం మహమ్మద్ హుస్సేన్ పీలేరు. సబ్ జూనియర్ బాలికల జట్టు: ప్రశాంతి శ్రీకాళహస్తి. టీ జోష్ణ నాగరాజు కుప్పం. నాగలక్ష్మి నగిరి భానుప్రియ తిరుపతి. జూలీ. జంబాడ)దుర్గ తిరుపతి. కల్పన జంబాడ శ్రీలక్ష్మి మదనపల్లి. నిహారిక మదనపల్లి. లక్ష్మీ ప్రియ **శ్రీకాళహస్తి సీనియర్ ఉమెన్ :** స్వర్ణలత శ్రీకాళహస్తి. స్వప్న శ్రీకాళహస్తి మమత నగరి. తేజు మహిళ యూనివర్సిటీ తిరుపతి. రమ్య శ్రీకాళహస్తి. ఉషారాణి పీలేరు ఉమా (శ్రీకాళహస్తి) గీతిక. శ్రీకాళహస్తి. విమల విజయపురం) చంద్రిక మహిళా యూనివర్సిటీ. రిత్విక శ్రీకాళహస్తి. డిస్మిత శ్రీకాళహస్తి. ఆర్ లక్ష్మి. శ్రీకాళహస్తి. యామిని మహిళ యూనివర్సిటీ తిరుపతి. మాలతి మహిళ యూనివర్సిటీ తిరుపతి.

**సీనియర్ పురుషుల జట్టు:** రాజేష్ పీలేరు. మనోజ్ కుమార్ రెడ్డి పీలేరు. తేజేష్ నగిరి. ఇక్బాజ్ నగరి. విష్ణువర్ధన్ పీలేరు. పవన్ కుమార్ మదనపల్లి. వెంకట్ శ్రీకాళహస్తి. బి మనోజ్ కుమార్ ఎర్రవారి పాలెం. తరుణ్ శ్రీకాళహస్తి. క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు తగిలిన సిగ్నల్
# ఎంపి గురుమూర్తి కృషితో బిఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు మార్గం సుగమం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంటు పరిధిలోని గూడూరు నియోజకవర్గం పూడిరాయ దొరువు, సూళ్ళురుపేట నియోజకవర్గం ఇరకం దీవిలో ఎట్టకేలకు బిఎస్ఎన్ఎల్ 4జి టవర్ల ఏర్పాటుకు అడ్డంకులు తొలగాయి. తీర ప్రాంత గ్రామాలైన పూడిరాయదొరువు, ఇరకం దీవిలో సెల్ ఫోన్ సిగ్నల్ సరిగా లేక తుఫాను వంటి అత్యవసర సమయాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలని అక్కడ పర్యటించిన సమయంలో స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఎంపీ గురుమూర్తి బిఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల గ్రామాల్లో 4జి టవర్లను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, పూడిరాయ దొరువు, ఇరకం దీవి గ్రామాలను కూడా ఆ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేయాలని కోరడం జరిగింది. టవర్ల ఏర్పాటుకు బిఎస్ఎన్ఎల్ అంగీకారం తెలిపినా ఈ రెండు ప్రాంతాలు ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో ఉండటంతో, అటవీ శాఖ అనుమతులు అవసరమయ్యాయి. ఇది టవర్ల ఏర్పాటుకు ప్రధాన అడ్డంకిగా మారింది. తదుపరి తిరుపతి ఎంపి కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో అటవీశాఖ అనుమతులు, పూడిరాయదొరువు టవర్ కోసం విద్యుత్ కనెక్షన్ ఏర్పాటులో సమస్యలని బిఎస్ఎన్ఎల్ అధికారులు ఎంపీకి వివరించారు. స్పందించిన ఎంపి గురుమూర్తి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు సదరు శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. అటవీ శాఖ అనుమతుల కోసం కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మంత్రి భూపేంద్ర సింగ్‌కి లేఖ రాశారు. కాగా శాఖ పరమైన అనుమతులు మంజూరు చేస్తూ అటవీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపి గురుమూర్తి తెలిపారు. టవర్ల నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో త్వరలోనే ఈ గ్రామాలకు నాణ్యమైన మొబైల్ నెట్‌వర్క్ సేవలు అందుబాటులోకి రానున్నాయని హర్షం వ్యక్తం చేశారు.



# నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత వేడుకగా ఛత్రస్థాపనోత్సవం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత బుధవారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. శ్రీవారి పాదాల వద్ద టిటిడి అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్ఠించారు. ముందుగా తిరుమల శ్రీవారి ఆలయంలో రెండో గంట తర్వాత పూజ సామగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల గుండా మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడి నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు తిరుమంజనం చేపట్టారు. అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. ఆ తరువాత భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామి వారు మొదటగా కాలు మోపినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ద్వాదశి నాడు ఛత్రస్థాపనోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవానికి మరో నమ్మకం కూడా ఉంది. సాధారణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ అధికారులు, అర్చకులు, పారు పతేదర్ హిమత్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# శివుని సేవలో సిక్కిం ముఖ్యమంత్రి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ తమ సహచర మంత్రులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలసి బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద వారికి ఈఓ బాపిరెడ్డి, ఆలయ అధికారులు స్వాగతం పకారు. ప్రత్యేక రాకెట్ పూజలు చేయించుకున్న ముఖ్యమంత్రి అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆశీర్వాద మండపం వద్ద వేద పండితులు ఆశీర్వచనం అంంచక ఈఓ బాపిరెడ్డి వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్ధ ప్రసాదాలు అందించారు.

# నేడు కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ప్రారంభం

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్** సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అన్నమయ్య సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ షోరూం గురువారం ఘనంగా ప్రారంభిస్తున్నట్లు డైరెక్టర్ రాజేష్ అన్నం తెలిపారు. షోరూం ప్రారంభోత్సవానికి ఆధ్యాత్మిక ధర్మ ప్రచారకర్త త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిస్తారు. తమ సంస్థ సాయి సిల్క్స్ కళామందిర్ లిమిటెడ్ కార్యకలాపాలను విస్తృతం చేయడంలో భాగంగా ప్రముఖ చీరల బ్రాండ్ కాంచీపురం వరమహాలక్ష్మి 70వ షోరూం తిరుపతిలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తమ షోరూంలో మగ్గాలపై నేసిన స్వచ్ఛమైన కంచి పట్టు చీరలు, హ్యాండ్లూమ్, బనారస్, పటోలా, కోట, పైఠాని, కుప్పడం, ప్రీమియం ఎత్నిక్‌తో పాటు అన్ని రకాల చీరలు అత్యంత తక్కువ ధరలకు లభిస్తాయన్నారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి, తమిళనాడులో వివిధ బ్రాండ్ల రూపంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో కాంచీపురం వరమహాలక్ష్మి 8వ షోరూం అని తెలిపారు. తమ సంస్థ అతిపెద్ద షోరూం కాంచీపురంలో ఉండడంతో పాటు సొంత మగ్గాలు చేనేత కార్మికులు ద్వారా మార్కెట్లో మరెవరు ఇవ్వని క్వాలిటీ, తక్కువ ధరలో బ్రాండెడ్ బట్టలు అందిస్తున్నామని తెలియజేశారు. వరమహాలక్ష్మి సిల్క్స్ షోరూం ప్రారంభోత్సవానికి ప్రజలందరూ విచ్చేసి నూతన వస్త్రాలను కొనుగోలు చేసి ఆశీర్వదించాలని ఆకాంక్షించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది. ఉదయం యాగశాలలో హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఆ తరువాత సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేద ఘోష, మంగళవాయిద్యాల నడుమ శ్రీవారి మూలవర్లకు, ఉత్సవ మూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, వరద రాజస్వామివారికి, వకుళమాత అమ్మ వారికి, ఆనంద నిలయం, యాగశాల, విష్వక్సేనులవారికి, యోగనరసింహ స్వామి వారికి, భాష్యకార్లకు, పోటు తాయారుకు, ధ్వజస్తంభం, బలిపీఠం, శ్రీభూవరాహ స్వామి వారికి, బేడి ఆంజనేయస్వామివారికి పవిత్రమాలలు సమర్పించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 8 నుంచి 11గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. చారిత్రక ఆధారాల ప్రకారం శ్రీస్వామివారి ఉత్సవమూర్తులకు కావలసిన పవిత్రాలు చేయడానికిగాను శ్రేష్టమైన జాతి పత్తి మొక్కలను అత్యంత పవిత్రమైన దైవమొక్కగా భావించే తులసి పెంచడానికి ఉపయోగించే పెరటి భూమిలో పెంచడం విశేషం. పవిత్రాలను తయారు చేయడానికి 20 మూరల పట్టుదారం గానీ లేదా 200 మూరల నూలుదారం గానీ ఉపయోగిస్తారు. ఈ దారాలకు తెలుపుతో పాటు నలుపు, ఎరుపు, ఆకుపచ్చ, పసుపుపచ్చ రంగులు అద్దకం చేస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, ఆలయ ప్రధాన అర్చకులు, డిప్యూటీ ఈఓ లోకనాథం ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించండి

**- రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు దేవి**

**పెనుమూరు మేజర్‌న్యూస్:** జాతీయ ఆహార భద్రతా చట్టం అమలును నిర్ధారించడానికి, రాష్ట్ర ఆహార కమిషన్ అధికారులు పెనుమూరు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు , ప్రభుత్వ రేషన్ డిపోలను ఆకస్మికంగా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పెనుమూరు ఒకటో నెంబర్ రేషన్ షాప్ వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ పై ఆరా తీశారు. అనంతరం పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద అందించే ఆహారం నాణ్యత, పరిమాణంలో పారదర్శకతను కొనసాగించడానికి ప్రయత్నించారు. విద్యార్థులతో సంభాషించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి2 భాస్కర్ నాయుడు, స్థానిక అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో ఎస్ ఎల్ ఎన్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని, క్రమశిక్షణతోనే ఉన్నత విద్యా లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చని కళాశాల కరస్పాండెంట్ ధనంజయ రెడ్డి తెలిపారు. ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ వెంకటేష్, పురుషోత్తం ప్రిన్సిపాల్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ దుర్గాభవాని, లెక్చరర్స్ పాల్గొన్నారు.




## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

**వాకాడు మేజర్ న్యూస్ :** మండలంలోని వ్యవసాయ రైతులకు బుధవారం పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఎ దీప మాట్లాడుతూ' మండలానికి 400 క్వింటాల పచ్చి రొట్ట విత్తనాలు కేటాయించడం జరిగిందన్నారు. అందులో తొలివిడతగా 236 క్వింటాలు అన్ని రైతు సేవా కేంద్రాలకు రావడం జరిగిందన్నారు. ఒక్క రోజులోనే 125 క్వింటాల పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విత్తనాలు అవసరమైన 'రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. 'రైతుల అవసరాలను బట్టి రెండో విడతగా విత్తనాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. 'ఈ' కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆడికృత్తిక వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**: నగిరి ఆర్టీవో అనుపమ**



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** ఈనెల 15 నుంచి జరిగే ఆడికృతిక వచ్చే భక్తులందరికీ అన్ని సౌకర్యాలు కల్పించాలని నగరి ఆర్డీవో అనుపమ అన్నారు. కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడికి పై సమీక్ష సమావేశాన్ని బుధవారం నగిరి ఆర్టీవో అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడికృత్తిక వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని వెంటనే అధికారులకు ఎండోమెంట్ అధికారులకు సూచించారు. మౌలిక వస్తువులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి కృష్ణ నాయక్, తాసిల్దార్ నాగరాజు, గ్రామస్తులు వాసుదేవరెడ్డి ,రవి యాదవ్, రాజశేఖర్, ఈవో నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సంపాదకులు కె శ్రీనివాస్ కు పౌర సన్మానం





**పలమనేరు మేజర్ న్యూస్:** శుక్రవారం లయన్స్ క్లబ్ లో సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్ కు పౌర సన్మానం, కె.ఎన్. జయమ్మ స్ఫూర్తి పురస్కారం ఈనెల ఎనిమిదో తేదీన శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు పలమనేరు లయన్స్ క్లబ్ లో జరిగే సాహిత్య కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ సంపాదకులు, సాహితీవేత్త,సామాజిక సాహిత్య విశ్లేషకులు డాక్టర్ కె. శ్రీనివాస్ కు కె.ఎన్.జయమ్మ స్ఫూర్తి పురస్కారం అందచేస్తామనిఈ పురస్కారం కింద జ్ఞాపిక,ఇరవై ఐదువేల రూపాయల నగదు అందచేస్తున్నట్లు రచయిత పలమనేరు బాలాజి తెలిపారు. లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పలమనేరు రచయితల సంఘం, శ్రీపురం సీతారామయ్య నాగమణి చారిటబుల్ ట్రస్ట్, మహతి ఫౌండేషన్ బైరెడ్డిపల్లి, గ్రామ సేవా సమితి, శివాడి తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి,జన విజ్ఞాన వేదిక, ఎ.పి. ఎన్జీవో అసోసియేషన్, పలమనేరు పరిరక్షణ సమితి, పలమనేరు ప్రకృతి మొదలైన సాహిత్య సంస్థలు, ప్రజా సంఘాలచే సంయుక్తంగా కె.శ్రీనివాస్ కు పౌర సన్మానం చేయనున్నట్టు కార్యక్రమ నిర్వాహకులు పలమనేరు బాలాజి, కె.ఎన్. నేతాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో రచయితలు, కవులు,సాహిత్యాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫ్రెష్‌మెన్ ఇండక్షన్ ప్రోగ్రామ్ 2025

**చంద్రగిరి,మేజర్ న్యూస్:** నూతన విద్యార్థులను స్వాగతించడానికి మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఇండోర్ స్టేడియంలో తన ఫ్రెష్‌మెన్ ఇండక్షన్ ప్రోగ్రామ్ 2025ను నిర్వహించింది.మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్ ఎం.మోహన్ బాబు, ప్రో ఛాన్సలర్ విష్ణు మంచు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్-ఛాన్సలర్ డాక్టర్ నాగరాజ్ రామారావు,రిజిస్టర్ డాక్టర్ సారథి, ఫ్రెష్‌మెన్ డీన్ డాక్టర్ ఎన్. గిరీష్ విద్యార్థులు మరియు తల్లిదండ్రులను పలకరిస్తూ, ఎంబి విశ్వవిద్యాలయాన్నిఎంచుకున్నందుకుశుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్‌ను అనుమతించే ఫ్లెక్సిబుల్ ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ గురించి డీన్ అకాడెమిక్స్ డాక్టర్ పి. వెంకట్ రమణ విద్యార్థుల ప్రయోజనాలను వివరించారు. వివిధ బహుళజాతి కంపెనీలలో సంవత్సరానికి ?4 లక్షల నుండి ?60 లక్షల ప్యాకేజీలతో పనిచేస్తున్న పాత విద్యార్థుల గురించి డాక్టర్ డిల్లీ బాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. శిక్షణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, కోడింగ్ మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, వ్యక్తిత్వ వికాసంపై పనిచేయాలని మరియు క్రమశిక్షణను కాపాడుకోవాలని ఆయన ఫ్రెషర్లకు సూచించారు. కెరీర్ విజయాన్ని సాధించడానికి ఇవన్నీ చాలా కీలకమని ఆయన సూచించారు.చీఫ్ గ్రోత్ , స్ట్రాటజీ ఆఫీసర్ శ్రీ వికాశ్ సింగ్, యు ఎస్ ఏ లోని పెన్ స్టేట్ యూనివర్శిటీతో ఎం బి యు యొక్క మార్గదర్శక జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్ , ది హిందూతో భాగస్వామ్యంతో వినూత్నమైనఎస్ టి ఈ పి ఇంగ్లీష్ ప్రోగ్రామ్ గురించి మాట్లాడారు. ప్రీ-ప్లేస్‌మెంట్ శిక్షణ యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు, "బాగా ప్లాన్ చేసుకోండి, కష్టపడి పని చేయండి మరియు విజయం సాధించండి" అని విద్యార్థులను కోరారు.ముఖ్య అతిథి డాక్టర్ లవణం అంబల్ల ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల పోటీ ఉద్యోగ మార్కెట్లో వ్యక్తిత్వ నిర్మాణం మరియు ఉపాధి సామర్థ్యం గురించి నొక్కి చెప్పారు. రిక్రూటర్‌గా తన విస్తృత అనుభవం నుండి, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల నుండి 5000 మందికి పైగా విద్యార్థులు గత 15 సంవత్సరాలలో నియమించబడ్డారు, పరిశ్రమ అంచనాలను అందుకోవడానికి కృషి చేయాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.డాక్టర్ ఎం. బాలాజీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఛాన్సలర్, ప్రో ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, చీఫ్ గ్రోత్ అండ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ మరియు అన్ని ప్రముఖులకు వారి అమూల్యమైన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో చురుకుగా పాల్గొన్నందుకు, మద్దతు ఇచ్చినందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, డీన్‌లు, అధ్యాపకులు, సిబ్బందికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.








## కంటతడి పెట్టించిన ద్రౌపతి మానసంరక్షణ పౌరాణిక నాటకం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలం,లోని యన్ఆర్ కమ్మపల్లి లో నిర్వహిస్తున్న 59 వ మహా భారత ఉత్సవాలలో మంగళవారం భాగవతారిణి జ్యోష్ణ ఆలాపించిన ద్రౌపతి మానసంరక్షణ హరికథ గానం వీక్షకులను కంటతడి పెట్టించింది. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు ద్రౌపది మన సంరక్షణ పౌరాణిక నాటకాన్ని రాగయుక్తంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఆలోచింపజేశారు.కౌరవ పాండవులు రాజసూయ యాగం అనంతరం జూదమాడటం జూదంలో ధర్మరాజు సర్వస్వం ఓడిపోవటం, చివరికి అన్నదమ్ములను, ద్రౌపతిని ఓడిపోయి కౌరవులకు అప్పజెప్పటం వంటి ఘట్టాలను చక్కగా ప్రదర్శించారు. తమ ఆధీనంలోని ద్రౌపదిని కురు సభకు తీసుకుని వచ్చి యోధానయోధులందరూ చూస్తరీవుండగా నిండు సభలో వస్త్రాపహరణం గావించటం వంటి సన్నివేశాలను కళ్ళకు కట్టినట్లు భాగవతారిణి గానం చేసింది.హరికథకు భక్తులు కంట కన్నీరు పెట్టారు. రాత్రి నిర్వహించిన నాటక ప్రదర్శనలో పాత్రధారులు ఆయా పాత్రలలో పరకాయ ప్రవేశం చేసినట్లు ప్రదర్శించారు. ప్రధాన అర్చకులు హరి ఆచారి, అర్చకులు అరవింద ఆచారి, గణాచార్యులు ,బటాచార్ణులతో పాటుగా పంబల మేళాలతో కర్ణాల బవి వద్దకు వెళ్లి పోతురాజు ఉత్సవమూర్తిని తోడు చేసుకుని జలాన్ని సేకరించి ద్రౌపతి,శ్రీకృష్ణ, పాండవులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ద్రౌపతి మాన సంరక్షణ కార్యక్రమానికి గ్రామానికి చెందిన ఒట్టికుంట వెంకటరమనాయుడు ఇంద్రాణి కుటుంబ సభ్యులు విజయ్ కుమార్, విమలమ్మ ఉభయ దారులుగా వ్యాపారించారు. మూడు పూటలా గ్రామానికి చెందిన దివంగత నాదెళ్ల నరసింహులు నాయుడు నాగ్ మునెమ్మ కుటుంబ సభ్యులు కుమార్ స్వామి నాయుడు చంద్రరేఖ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఆలయ ధర్మకర్త రమేష్, ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అధ్యక్షులుగా కొక్కు. వర్సస్.. కరకంబాడి.. తగ్గేదెవరు.. నెగ్గేదెవరు





**సూళ్లూరుపేట: మేజర్, న్యూస్:** సూళ్లూరుపేట మండలం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్ష పదవికి సంబందించి గురవారం స్థానిక ఎమ్. ఎల్.ఎ. డా. నెల వల విజయశ్రీ గారు, ఇన్ చార్జి నెలవల సుబ్రమణ్యం పర్వేక్షణలో జరిగే మండల అధ్యక్ష పీఠం తగ్గె దేవ రు. నెగ్గె దేవరు అన్నా దానిపై మండలంలో ఎక్కడ చూసిన ఇదే వినిపిస్తుంది. గత 6సంవత్సరాలు గా తీర ప్రాంతాలకు చెందిన యాదవ కులానికి చెందిన కొక్కు శంకరయ్య తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా కొనసాగు తున్నారు. అయితే తెలుగు దేశం పార్టీ బలోపేతం లో భాగంగా పాతవారికి స్వస్తి పలికి అదే బి.సి. వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలన్న అద్దేశ్యంతో ఈ మార్పుల. చేర్పుల కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సూళ్లూరుపేట మండలం శామంత మ ల్లాం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయుకులు కరకం బేటీ సుబ్ర మణ్యం రంగంలోకి దిగారు. వీరి ఇద్దరి మధ్య ఇటీవల సత్య సాయి కళ్యాణ మండపం లో ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కొక్కు శంకరయ్య మాత్రం ప్రముఖ నాయుకుడు కొండె పాటి గంగా ప్రసాద్ ఆశీస్సులు నాకే ఉన్నాయి.స్థానిక సం స్థల ఎన్నికల వరకు నేనే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతే మండల పరిధిలో ఉన్న టీడీపీకి చెందిన గ్రామ స్థాయి లో కొక్కుకి మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. కొక్కు కు దక్కక పోతే కొంత రసా బసా జరిగే అవకా శాలు కనిపిస్తున్నాయి. వీరికి దీటుగా సుబ్రమన్యం కూడ నాకు పార్టీ పెద్దల సహా య సహా కారం నాకే ఉంది కాబట్టి మండల తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు సహాయ సహాకారాలు నాకే ఉన్నాయి. అంటూ హుషారుగా ఉన్నారు. ఇంతకీ భాషా ఎవరికి మాట ఇచ్చారు. ఒక్క సారి చెబితే 100 సార్లు చెప్పినట్లే అంటున్నారు.చూడాలి నేడు సాయంకాలం జరిగే ఎన్నికలో తగ్గేది ఎవరు. నెగ్గె దేవరు అనే దాని పైనే పేటలో ఎక్కడ చూసిన ఇదే మాటలు వినిపిస్తున్నాయి.

## మహిళా వర్సిటీలో ఏసీఈ ఫంక్షన్ హాల్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఆధ్వర్యంలో అసోసియేషన్ ఆఫ్ ఇంజినీర్స్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఫంక్షన్ హాల్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఎం.హుమేరా ఖానం ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంజనీర్ రంగంలోని తాజా అభివృద్ధిలు, విద్యా ర్థుల పాత్ర గురించి విశ్లేషణాత్మక సందేశాన్ని ఇచ్చారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.మల్లికార్జున. తమ ప్రసంగంలో విద్యార్థి సంఘాల ప్రాధాన్యతను వివరించారు. శాఖాధిపతి ప్రొఫెసర్ వి.సరిత. ఎసిఈ వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు జి.రాధిక, డాక్టర్ కె.లావణ్య, డాక్టర్.పి.నీలిమ, విద్యార్థి సమన్వయకర్తలు జె.సహస్ర, కె.నుశ్రుత్, వై.హారిక పాల్గొన్నారు.



## చెస్ టోర్నమెంట్ బ్రోచర్ విడుదల

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు రంగం సిద్ధమైంది. ఈనెల 31వ తేదీన చిత్తూరు జిల్లా, కొంగారెడ్డి పల్లిలోని అరణ్య సాయి ఫంక్షన్ హాల్లో ఘనంగా చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. టోర్నమెంట్‌కు సంబంధించిన బ్రోచర్‌ను బుదవారం చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ ఎస్.ఆర్.బి.ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చెస్ టాలెంట్‌ను ప్రోత్సహించడానికి ఈ టోర్నమెంట్ వేదిక అవుతుందని" తెలిపారు. అన్ని వయోప్రమాణాల కేటగిరీలలో పోటీలు జరగనున్నాయి. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్‌తో పాటు మొత్తం రూ.1,15,000 నగదు బహుమతులు లభించనున్నాయి. బ్రెయిన్ బాక్స్ చెస్ అకాడమీ డైరెక్టర్ ఎస్.యువణ్య మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో విజేతలు మాత్రమే కాకుండా, ప్రతిభ చూపిన ప్రతిఒక్కరికీ గుర్తింపు ఇవ్వడం మా లక్ష్యం అన్నారు. టోర్నమెంట్ నిర్వహణలో డైరెక్టర్ ఎస్.యువణ్య, ఎస్.ఆర్. దినేష్, ఈశ్వర్, రాధాకృష్ణ తదితరులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. చదువుతో పాటు మానసిక అభివృద్ధికి చెస్ ఎంతో ఉపయోగకరమని, యువత చెస్‌పై ఆసక్తి పెంచుకోవాలన్న దే ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహక బృందం తెలిపింది.



## విద్యార్థుల వసతికై టీటీడీ చైర్మన్‌కు వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవెంకటేశ్వర, శ్రీపద్మావతి జూనియర్ కళాశాలలో సీటు పొందిన విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని టిటిడి చైర్మన్‌కు దళిత విద్యార్థి సంఘాల నాయకులు వినతి అందజేశారు. ఈ మేరకు బుధవారం శ్రీపద్మావతి జూనియర్ కళాశాల సందర్శనకు విచ్చేసిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకు దళిత విద్యార్థి సంఘాల నేతలు వినతి అందజేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకై సుదూర ప్రాంతాల నుంచి కళాశాలలో చేరిన వారికి హాస్టల్ వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన టిటిడి చైర్మన్ విద్యార్థులకు హాస్టల్ వసతితో పాటు అన్ని సౌకర్యాలు టిటిడి కల్పిస్తుందని, అందుకు అనుగుణంగా అధికారులను ఆదేశించినట్లు తెలియజేశారు. దీనిపై దళిత విద్యార్థి సంఘాల నేతలు టిటిడి చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. టిటిడి చైర్మన్ కు వినతి ఇచ్చిన వారిలో మాదిగ జన సైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాకర్ మాదిగ, భారతీయ దళిత విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు యుగంధర్, భారతీయ దళిత సేన జనరల్ సెక్రటరీ జెడి ప్రసాద్, మాల విద్యార్థుల సంఘం సుకుమార్, వాల్మీకి విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు నక్క వినుత, ప్రభు నరేష్ ఉన్నారు.



## వినాయక చవితి పండుగలో చట్ట వ్యతిరేకంగా కార్యక్రమాలు నిషేధం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రాంతంలో వినాయక చవితి పండుగ, నిమర్జనం చేయుటకు సంబంధిత డిపార్ట్మెంట్స్ ఫైర్ డిపార్ట్మెంట్. పోలీస్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్. హెల్త్ డిపార్ట్మెంట్ ప్రతి వార్డు నుండి, ప్రతి గ్రామం నడి వారి వద్ద నుండి పర్మిషన్ పొందవలెను అని శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి విగ్రహాలు నిమర్జనం చేయు సమయంలో డీజేలు వాడకూడదు, టపాకాయలు కాల్చకూడదు. పోలీసు వారు అయినా మాకు నిమర్జనం సమయంలో ప్రతి వ్యక్తి సహకరించవలెను. నిమర్జనం రోజున ఎక్కువ మందిని అనుమతించకూడదు. ఎలక్ట్రికల్ వాడుకొను సమయంలో సీరియల్ సెట్స్ వినాయకుడిని తీసుకొని పోవునప్పుడు అడ్డువచ్చు ఎలక్ట్రికల్ వైర్లను తొలగించుటలో తగు జాగ్రత్తలు తీసుకొని నిర్వహించవలెను. అవసరం అయిన చోట అంబులెన్స్ ను ఉపయోగించుకోవలెను. వినాయక విగ్రహాలను నిమర్జనం చేయడానికి తీసుకొని పోవు ట్రాక్టర్ డ్రైవర్ మద్యపానం సేవించి ఉండకూడదు. పైన తెలిపిన నిబంధనలను ప్రతి ఒక్కరూ సక్రమంగా పాటించి అందరూ సంతోషంగా వినాయక చవితి నిమజ్జనం చెయ్యాలని తెలిపారు.



## ఖాళీ స్థలాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడండి: కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని ఖాళీ స్థలాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని అన్నారావు కూడలి, కె.టి.రోడ్డు, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులతో పాటు, ప్రజల నుండి వచ్చిన వినతులను హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. పలు చోట్ల భవనాల వ్యర్థాలు ఉండడం, మురుగునీటి కాలువల్లో చెత్త ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. నగరంలో ఎక్కడైనా భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటే వెంటనే వాటిని తూకివాకం ప్లాంట్‌కు తరలించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన వినతులను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అనుసంధాన మార్గాల్లోని రోడ్లలో కూడా గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త కుప్పలు ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఎవరైనా రోడ్లపై వేస్తే జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డిఈలు మధు, వెంకట ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, సూపర్ వైజర్ చెంచయ్యలు ఉన్నారు.



## ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని జయంపు గ్రామంలో గల ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అనగాని చిన అంకయ్యపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎసై గోపీ తెలిపారు. పోలీసుల కథనం మేరకు ఉ పాధ్యాయుడు చిన అంకయ్య పాఠశాల వేళల్లో మద్యం సేవించి విదులకు వస్తున్నాడని, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థుల తల్లితండ్రులు ఎంఈఓ ప్రదీప్‌కు ఫిర్యాదు చేశారు. ఎంఈఓ విచారించి ఇచ్చిన వివరాల మేరకు అంకయ్యపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమీక్షా సమావేశం

**వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎంసిపి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలి**

**బ్యాంకర్లు విద్యా రుణాలను సకాలంలో మంజూరు చేయాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎంసిపి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ సామంచి శర్మ, ఎల్డీఎం గుంటూరు రవికుమార్‌లతో కలిసి డిసిసి/డిఎల్ఆర్‌సి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎంసిపి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. విద్యాహబ్ అయినా తిరుపతి జిల్లాలో పలు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, విద్యకు సంబంధించిన రుణాల విషయంలో ప్రత్యేక ప్రాధాన్యతవిస్తూ రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. పిఎంఈజిపి పథకం రుణాలు మంజూరైన యూనిట్లు అన్ని గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా రుణాలను బ్రాంచ్‌ల వారీగా లక్ష్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఆయాపథకాల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు రుణాల మంజూరు విషయంలో వెనకబడి ఉన్నాయని ఎలాంటి జాప్యం చేయకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్లందరూ రుణాల మంజూరులో నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందు వలన క్రాప్ లోన్ సంబంధించిన రుణాల విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కౌలు రైతు కార్డుదారులకు క్రాప్‌లోన్‌కి సంబంధించిన రుణాలను బ్యాంకర్లు సకాలంలో మంజూరు చేయాలనీ తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి రుణాలను సకాలంలో మంజూరు చేయాలని తెలిపారు. రైతులకు క్రాఫ్ లోను మంజూరు చేసేటప్పుడు పంటలకు ఇన్సూరెన్స్ చేయించాల్సిన బాధ్యత బ్యాంకు వారిదేనని తెలిపారు. ఇన్సూరెన్స్ పై అవగాహన లేని వారికి అవగాహన కల్పించి వారి చేత ఇన్సూరెన్స్ కట్టించాలన్నారు. జిల్లాలో ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, వ్యవసాయ శాఖ పిడి ప్రసాదరావు, మార్కెటింగ్ అధికారి సురేంద్ర బాబు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించండి

**రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు దేవి**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** జాతీయ ఆహార భద్రతా చట్టం అమలును నిర్ధారించడానికి, రాష్ట్ర ఆహార కమిషన్ అధికారులు మండల కేంద్రమైన పెనుమూరు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ రేషన్ డిపోలను ఆకస్మికంగా బుధవారం సందర్శించారు. ఆమె పెనుమూరు ఒకటో నెంబర్ రేషన్ షాప్ వద్ద నిత్యవసర సరుకులు పంపిణీపై ఆరా తీశారు. అనంతరం పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద అందించే ఆహారం నాణ్యత, పరిమాణంలో పారదర్శకతను కొనసాగించడానికి ప్రయత్నించారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనానికి ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యత, పారిశుధ్యం ఆహార రిజిస్టర్ల నిర్వహణను సమీక్షించారు. విద్యార్థులతో సంభాషించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి2 భాస్కర్ నాయుడు, స్థానిక అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలి..

## రీఓపెన్‌కి తావు లేకుండా ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి- కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, తాహసిలా ర్లు, మండల తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కా రంపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్ఓ మోహన్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ నరేంద్ర పాడెల్, డీఎఫ్ఓ ధరణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రెవెన్యూ, రీ సర్వే, పోలీసు శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలో వినతలు అందజేశారని తెలిపారు. అర్జీలకు పరిష్కారం చూప కుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపర మైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరిం చారు. జి ఆర్ ఎ స్వయంగా ఎండా ర్స్మెంట్ చేసి ఇవ్వాలి. ప్రతి బుధవారం పై కార్యక్రమం పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండ లాల ప్రత్యేక అధికారులు, క్షేత్రస్థాయి లో పర్యటించి, మండలాల్లో అంగన్వాడి కేంద్రా లు, ప్రభుత్వాసుపత్రులు, పాఠశాలలు, వివిధ సంక్షేమ వసతి గృహాలు తనిఖీలు చేసి సమస్య లను గుర్తించాలని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయానికి వచ్చినప్పుడు సంబంధిత అధికారులు అర్జీదారని సమస్యను ఓపిగవిని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల హెచ్ఓడి లు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### - నాయుడుపేట అర్బన్ సీఐ బాబి



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** వాహనాలు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని నాయుడుపేట అర్బన్ సీఐ బాబి హెచ్చరిం చారు. వాహనదారులు నిబంధనలు పాటించ కుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవంటూ హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం నాయుడుపేట లోని మేనకూరు , తిమ్మాజీ కండ్రిక సమీపంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద బుధవారం సాయంత్రం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్‌ప్లేట్లు లేని, సక్రమంగా రికార్డులు లేని బైక్‌లు, ఆటోలపై అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా సీఐ బాబి మాట్లాడుతూ వాహనాలను మద్యం సేవించి నడిపితే ఎట్టి పరిస్థితుల్లో ఊపేక్షించేది ఉండదన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆటోల వారు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని సూచించారు. సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.



## ఘనంగా కోదండ రామస్వామి

# తెప్పోత్సవం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం లో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో తెప్పోత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో సుప్రభాతతో సేవలో మేల్కొల్పి, శుద్ధి తోమాల కొలువు పంచాంగ శ్రవణం మొదటి గంట సీతా లక్ష్మణ సమేత కోదండ రామస్వామికి మూలవర్లకు అభిషేకం అర్చన రెండవ గంట, సర్వదర్శనం కోదండ రామస్వామి వారికి స్నానపన తిరు మంజునం, ఉత్సవార్ల సమర్పణ శుద్ధి తిరువీధి ఉత్సవం, ఉత్సవాలను సర్వాంగ సుందరంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూరవర్తించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారు ఊరేగింపు అనంతరం స్కంద పుష్కరణలో తెప్పలపై విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు స్వామి వారికి నీరాజనం పలికారు. ఓం నమో నారాయణా అంటూ నినాదాలు చేశారు. పుష్కరిణి చుట్టూ విద్యుద్దీపలక ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఏఈఓ రవి, సూపర్డెంట్ ముని శంకర్, సురేష్ కుమార్ ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబు బాబు సురేష్ , మల్లికార్జున, భాస్కర్, మురళీమోహన్, భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

## చవటకుంట సింగిల్ విండో అధ్యక్షుడిగా సుధాకర్ రెడ్డి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం చవటకుంట సింగిల్ విండో అధ్యక్షుడుగా బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తనను సింగిల్ విండో అధ్యక్షుడిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ నియమింప చేశారని, ఎమ్మెల్యేకు తాను రుణపడి ఉంటానని తెలిపారు. సింగల్ విండో అభివృద్ధికి ఎమ్మెల్యే థామస్ చొరవతో కృషిచేయనునట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే థామస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యాభ్యాసంలో ముందుకు సాగండి

### ఫ్రెషర్స్ డే వేడుకల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి




**సత్యవేడుమేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యాభ్యాసంలో ముందుకు సాగాలని తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రామిరెడ్డి కోరారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ఫ్రెసర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెల్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదవగలిగితే భవిష్యత్తు బంగారు బాట అవుతుందన్నారు. అయితే విద్యాభివృద్ధిలో అనుకున్న లక్ష్యాలు సాధించాలంటే నిరంతర శ్రమ,పట్టుదల అవసరమన్నారు. ప్రధానంగా ప్రతిరోజు అధ్యాపకులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా విని ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ప్రసత్స్ డే ను పురస్కరించుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగింది. విద్యార్థులందరూ సాంస్కృతిక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు. ఈ క్రమంలో జేఎల్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రవికి అధ్యాపక బృందంతో కలిసి ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి సాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అనిల్ కుమార్, రాజేష్,సురేష్,సలీం అమీన్,దస్తగిరి,సుధీర్,గీత, కృష్ణవేణి, శివరాం, సుబ్రహ్మణ్యం, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## సకాలంలో మున్సిపల్ దుకాణాల అద్దె బకాయిలు చెల్లించాలి

### మున్సిపల్ మేనేజర్ ఎం. ఉరుకుందమ్మ

**నాయుడుపేట ,మేజర్ న్యూస్** నాయుడుపేట పట్టణంలోని మున్సిపల్ దుకాణల అద్దె బకాయిలను తక్షణమే చెల్లించాలని మున్సిపల్ మేనేజర్ ఎం. ఉరుకుందమ్మ కోరారు. బుధవారం కమీషనర్ ఫజులుల్లా ఆదేశాల మేరకు పట్టణంలోని బకాయి ఉన్న మున్సిపల్ దుకాణాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె దుకాణ లీజుదారులతో బకాయిల చెల్లింపుపై చర్చించారు. ఒక నెల బకాయి ఉంటే తాము ఒత్తిడి తీసుకురామని,నెలల పాటు అద్దె పెండింగ్ ఉంటే ఏలా అని ప్రశ్నించారు. వారం లోపు బకాయి ఉన్న అద్దెలు చెల్లించాలని, లేనిపక్షంలో దుకాణలకు తాళాలు వేస్తామని ఆమె హెచ్చరించారు. మేనేజర్ వెంట బిల్ కలెక్టర్లు గాయిత్రి, ప్రసాద్,శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సంస్కృత వారోత్సవాలు ప్రారంభం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో సంస్కృత వారోత్స వాలను బుధవారం చెలికాని అన్నా రావు సభాభవనంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీస్వామి నారాయణ సంప్రదాయ అక్షర పురోషోత్త ధామం న్యూఢిల్లీ అధ్యక్షులు స్వామిభద్రేశదాసు అనుగ్రహ భాషణంతో ప్రారంభించి ఆధునిక సమాజానికి సంస్కృతం దిక్సూచి అని తెలియజేశారు. కార్యక్రమం ముఖ్యఅతిథి ఇణ్డికా ఉపకులపతి డా.పాతూరి నాగరాజు విచ్చేసి భాషను చేపట్టారు. సంస్కృతం భారతీయ జ్ఞానికి మూలమని వివరించారు. ప్రతి ఒక్కరూ కూడా సంస్కృతాన్ని ఆధునిక సమాజానికి మరింత చేరవేసేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రపతి సమ్మాన గ్రహీత, సాహిత్యశాస్త్రవిశారదులు ప్రొ.కొంపెల్ల రామసూర్యనారాయణ సంస్కృత భాష ఔన్నత్యాన్ని వర్ణించారు. వైస్‌చాన్సలర్ ప్రొ.క్రిష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృత వారోత్సవ కార్యక్రమం ద్వారా సంస్కృతాన్ని ప్రజానీకానికి మరింత చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రార్ శ్రీ,కె.వెంకటనారాయణ రావు మాట్లాడుతూ సంస్కృతం ద్వారా సంస్కృతి వస్తుందని, ఉత్తమ సంస్కారులుగా తీర్చిదిద్దుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, వాగ్వర్ధినీ పరిషద్ కో-ఆర్డినేటర్స్ డా.భారతభూషణ రథ్, డా.ప్రదీప్ కుమార్ బాగ్, అడిషనల్ కో-ఆర్డినేటర్ డా.ఉదయన హెగ్డే, విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రప్రభపై నీలకంఠేశ్వరుని వైభవం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయం అనుబంధంగా మండలంలోని ఊరందోలు వెలసిన అన్నపూర్ణాదేవి సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో బుధవారం స్వామి, అమ్మవారు చంద్రప్రభ వాహనంపై విహరించారు. ఉదయం ఆలయంలో స్వామి అమ్మలకు విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవము మత్తులకు అలంకార మండపంలో విశేషాలు అలంకరణలు చేశారు. చంద్రప్రభ వాహనంపై కొలువుదీరిన స్వామి, అమ్మవార్లను గ్రామంలో ఊరేగించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## రాష్ట్ర బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు శ్రీపద్మావతి మహిళా విద్యార్థులు ఎంపికైనట్లు విసి ఉమ తెలిపారు. ఈనెల 29 నుంచి 31 వరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగే సీనియర్ అండర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఈనెల 3వ తేదీ శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మహిళలు పురుషులు జట్టు ఎంపిక చేశారు. ఇందులో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంకు చెందిన పి యామిని, వై.తేజస్విని, ఎం.మాలతి బి ఫార్మసీ, బి.చంద్రిక ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను విసి ఉమ, రిజిస్ట్రార్ రజిని, వ్యాయామ విద్య విభాగాధిపతి ప్రొఫెసర్ సారా సరోజిని అభినందించారు.



## రవాణా శాఖ మంత్రిని కలిసిన టిడిపి నేత నెలవల రాజేష్



**నాయుడుపేట ,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిని బుధవారం విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి నేత నెలవల రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డికి నెలవల రాజేష్ శాలువా కప్పి, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదో తరగతిలో 100% ఫలితాలు సాధించండి


### ఉప విద్యాశాఖ అధికారి ఆదేశం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించేలా ప్రతి ప్రధానోపాధ్యాయుడు కృషి చేయాలని పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ ఆయన ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావడం, ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం, ఇంగ్లీష్ మీడియంలో పరీక్షలు వ్రాయడానికి విద్యార్థులను ప్రోత్సహించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. సిలబస్ పూర్తిచేయడం, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో ఎన్‌రోల్మెంట్ పెంచడం, ప్రతి మండలానికి నోడల్ ప్రధానోపాధ్యాయులను నియమించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు బి. తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం, ప్రధానోపాధ్యాయులు చంగల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## గజ వాహనంపై ద్రౌపది దేవి ఊరేగింపు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణంలో ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గజ వాహనంపై అమ్మవారు భక్తులకు అలౌకిక దర్శనం ఇచ్చారు. పట్టణ వీధులంతా నారికేళ, కర్పూర నిరాజనాలతో భక్తుల పూజలతో మోగిపోయింది. భక్తులు అమ్మవారి దివ్యరూపాన్ని దర్శించుకుని ఆనంద భాష్పాలు కార్చారు. ఉదయం మంచి నీళ్ల గుంట నుండి గేరిగ ఊరేగింపుతో ఆలయంలో అభిషేకం, విశేష అలంకరణతో ప్రత్యేక దర్శనం భక్తులను ఆకట్టుకుంది. మధ్యాహ్నం మహాభారత హరికథ గానం, భరతనాట్యం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గజ వాహన ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఉదయం ఏకాంత సేవ , కేసీ మధు కుటుంబ సభ్యులు నిర్వహించారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవ వైభవాన్ని ఆస్వాదించారు.



## మగ్గాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడం హర్షణీయం

### బీజేపీ సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** మగ్గాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడం హర్షణీయమనిబీజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా తెలిపారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆగస్ట్ 7 నుండి మగ్గాలకు ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుడుతూ తీసుకున్న నిర్ణయం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాను. జాతీయ చేనేత దినోత్సవాన్ని ఆగస్టు 7న ప్రతి సంవత్సరం జరుపుకుంటామని, భారత స్వాతంత్రోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర సముపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత కార్మికులని,స్వాతంత్ర ఉద్యమ కాలంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి అనే లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చిందని,ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 2015 ఆగస్టు 7 వ తారీకును జాతీయచేనేత దినంగా ప్రకటించారని,ఇక నుండి చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితమని, ఈ నిర్ణయంతో రాష్ట్రంలో 65 వేల చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని జాతీయ చేనేత రోజులు పురస్కరించుకొని చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తును ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.



## బీజేపీ ఈస్ట్ మండల అధ్యక్షుడిగా ఆదం అనిల్ కుమార్ రెడ్డి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఈస్ట్ మండలం నూతన అధ్యక్షుడిగా ఆదం అనిల్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎస్ఎస్ కిడ్స్ ప్లే అండ్ ఫంక్షన్ హాల్లో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకుడు,టిటిడి బోర్డు మెంబర్ జి.భాను ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బిజెపి ఈస్ట్ మండల కార్యదర్శిగా వి.వెంకటకృష్ణ అలాగే సతీష్‌ను నియమించడం చేయడం జరిగిందన్నారు. త్వరలో పూర్తి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 12వ తేదీన రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తిరుపతికి విచ్చేస్తున్న సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మునిసుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధ్యక్షుడు మల్ల కుప్పం శేఖర్, మాజీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చంద్రారెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నవీన్ రాయల్ అలాగే బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## జీవన విధానంలో మానసిక ఆరోగ్యం అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** నేటి సమాజంలో పెరుగుతున్న వివిధ రకాల వ్యసనాలు ద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, మానవ జీవన విధానంలో మానసిక ఆరోగ్య పరిరక్షణ అవసరాన్ని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ వర్ల కస్తూరి తెలియజేసి చైతన్యపరిచారు. కొరకంబాడి రోడ్డులోని ఎస్వీసిఇ కళాశాలలో యైయంగ్ ఇండియన్స్, తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో బుధవారం మానసిక ఆరోగ్యం, మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన సదస్సు రెండు విడతలుగా నిర్వహించారు. ఇందులో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్, యంగ్ ఇండియన్స్, తిరుపతి చాప్టర్ చైర్ వర్ల కస్తూరి ప్రారంభించారు. ఇందు లో భాగంగా మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు. అమెరికా న్యూయార్క్‌లోని కాల్గేట్ యూనివర్సిటీకి చెందిన హర్షిత తాళసిలా తన ప్రాజెక్ట్ ఫర్ పీస్‌లో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రఖ్యాత సైకియాట్రిస్ట్ డాక్టర్ కిషోర్ కె తన అనుభవాలను, నిపుణుల సూచనలను పంచుకోగా, అనంతరం విద్యార్థులతో వ్యక్తిగత కౌన్సిలింగ్ సెషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వస్ విశ్వనాథ్, వైష్ణవి మండలం, నితిన్ డి, డాక్టర్ శివరామకృష్ణ రెడ్డి, డాక్టర్ గౌరి నందిని పాల్గొన్నారు.



## విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో మారకద్రవ్యాల వినియోగ నివారణ, మహిళలపై అఘాయిత్యాల నివారణపై తిరుపతి పోలీస్ విభాగం ఈగల్ టీం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈగల్ టీం గిరిబాబు కమల్ విచ్చేసి నేటి ప్రపంచంలో అత్యధికంగా యూత్ ఉన్న దేశం భారతదేశం మీదనే, యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకూడదని విద్యార్థులు సరైన మార్గంలో నడిచి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్ విభాగం నగరంలో ప్రత్యేకంగా 5 డ్రోన్స్‌తో పర్యవేక్షిస్తుందని తెలియజేశారు. ఎక్కడ ఏ విధమైన మాదకద్రవ్యాల వినియోగం జరిగిన తులపుత్రంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని ఈ విషయాన్ని యువత గుర్తుంచుకోవాలన్నారు. కళాశాల సమీపంలో మాదకద్రవ్యాల వినియోగం జరగకుండా చూసుకోవాలని, ఏదైనా సమాచారం ఉన్నట్లయితే 1972 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ అధ్యాపకులు డా.కోటేశ్వరయ్య, డా.పి సుగుణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

